17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 04 మార్చి 2024 | పేజీలు 11

### శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి..
## నూతన బ్రహ్మరథం తయారీకి ముమ్మర చర్యలు

**నూతన రథ నిర్మాణ ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికలు విడుదల**


పెన్నహోబిలంలో భక్తులకు ఆకర్షణగా నిలుస్తున్న ఉగ్ర నరసింహ స్వామి

ఉరవకొండ, మేజర్ న్యూస్ : జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి నూతన బ్రహ్మరథం తయారీకి ముమ్మర చర్యలు చేపట్టనున్నట్లు, శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్ల నూతన రథనిర్మాణ ప్రారంభోత్సవం శ్రీమత్ వైఖానస ఆగమశాస్త్ర ప్రకారం స్వస్తిశ్రీ శోభక్రుత్ నామ సంవత్సరం మాఘ మాసం శుక్లపక్షే ద్వాదశి 2024 మార్చి ఏడవ తేదీ గురువారం ఉదయం 10 నుంచి 11గంటలలోపు జరగనున్నట్లు కార్యనిర్వహణాధికారి కె. విజయ్ కుమార్, ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యులు తెలిపారు. శనివారం వారు అర్చక, ఆలయ సిబ్బందితో కలిసి స్వామివారి నూతన బ్రహ్మరథం తయారీ ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ రూ.2కోట్ల30లక్షల వ్యయంతో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి నూతన బ్రహ్మరథం నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. రూ.1కోటి15లక్షలు ఆలయ నిధుల నుంచి వెచ్చిస్తున్నట్లు వెల్లడించారు. మిగతా రూ.1కోటి15లక్షలు భక్తుల నుంచి సేకరించి నూతన రథ నిర్మాణానికి ముమ్మర చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు.

మిగతా 4లో




### సరిహద్దు చెక్ పోస్టుల సిబ్బందికి
## ప్రత్యేక అవగాహన

**నిరంతర నిఘా, తనిఖీలు, సీజర్స్ సందర్భంగా పాటించాల్సిన విధివిధానాలపై దిశానిర్దేశం**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాలతో సరిహద్దు చెక్ పోస్టుల సిబ్బందికి ఈరోజు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.
ఆంధ్ర-కర్నాటక సరిహద్దు చెక్ పోస్టుల వద్ద నిరంతర నిఘా కొనసాగించాలన్నారు. క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి కర్నాటక నుండీ జిల్లాలోకి ఎలాంటి అక్రమ మద్యం, మత్తు పదార్థాలు, ఆయుధాలు, డబ్బు ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఏవేని సీజ్ చేసిన సందర్భాలలో పాటించాల్సిన నియమ నిబంధనలు, విధివిధానాల గురించి తెలియజేశారు. ఈ సమావేశంలో ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజ, ఏఈఎస్ శ్రీరాం మరియు చెక్ పోస్టుల సిబ్బంది పాల్గొన్నారు.

### సంక్షేమ హాస్టళ్లలో వార్డెన్ల పరిస్థితి దయనీయం


ఫైల్ ఫోటో

### అప్పులు తేవాలి..
# అన్నం పెట్టాలి!!

**నాలుగైదు నెలలుగా జమకాని డైట్ బిల్లులు**

- నిధులన్ని సంక్షేమ పథకాలకు మళ్లించడమే కారణమా ?
- వెంటనే డైట్ బిల్లులు విడుదల చేయకపోతే ఉద్యమిస్తాం
- జిల్లా విద్యార్థి సంఘాలు హెచ్చరిక

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :
వార్డెన్లు అప్పులు తెస్తే తప్ప.. విద్యార్థులకు అన్నం పెట్టలేని దయనీయ పరిస్థితులు సంక్షేమ హాస్టళ్లల్లో నెలకొన్నాయి. నెల కాదు.. రెండు నెలలు కాదు.. ఏకంగా ఐదు నెలలుగా సంక్షేమ హాస్టళ్లకు డైట్ బిల్లులను ప్రభుత్వం జమ చేయలేదు. డైట్ బిల్లుల గురించి వార్డెన్లు ఆయా శాఖ అధికారులను అడిగితే బిల్లులు పెట్టడానికి సీఎఫ్ఎంఎస్ అకౌంట్ ఫ్రీజింగ్‌లో ఉన్నాయని చెబుతున్నారు. దీంతో చేసేదేమి లేక కొందరు వార్డెన్లు తమ జీతాల డబ్బులు కూడా ఖర్చు పెట్టి, అవి సరిపోక బయట వ్యక్తులు నుంచి అప్పులు తెచ్చి, మరికొందరు తమ బంగారు కుదవ పెట్టి తెచ్చి విద్యార్థులకు అన్నం పెడుతూ ఆకలి తీరుస్తూ మెను అమలు చేస్తున్నారు.

మిగతా 04



## పోలియోను సమూలంగా పారద్రోలాలి

**0-5 ఏళ్ల మధ్యనున్న పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి**

పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, నగరపాలక సంస్థ మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని కోర్ట్ రోడ్ లో ఉన్న నెహ్రూ మున్సిపల్ స్కూల్లో ఆదివారం పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమం సందర్భంగా 0-5 ఏళ్ల మధ్యనున్న పిల్లలకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, నగరపాలక సంస్థ మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మాట్లాడుతూ చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు ఎంతో అవసరం

మిగతా 02

### ధర్మవరంలో
# టెన్షన్.. టెన్షన్..




- ఏ క్షణం ఏమి జరుగునో?
- నేడు పెనుకొండలో జరిగే రా..కదలిరా సభకు చంద్రబాబు రాక
- జనాలను తరలించడంలో పరిటాల గోనుగుంట్ల వర్గీయుల మధ్య పోటాపోటీ
- సామాజిక మాధ్యమాల్లో విమర్శలు

ధర్మవరం మేజర్ న్యూస్ : పరిటాల, గోనుగుంట్ల వర్గాల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకుంటుండడంతో టెన్షన్ వాతావరణం నెలకొంటోంది. ఏ క్షణం ఏమి జరుగుతుందోనన్న ఆందోళన ధర్మవరం నియోజకవర్గ ప్రజల్లో నెలకొంది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం పెనుగొండ కియా పరిశ్రమ వద్ద రా... కదలిరా కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడుతున్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి భారీ ఎత్తున టిడిపి శ్రేణులు అభిమానులు ప్రజలు తరలివస్తున్నారు. పార్టీ శ్రేణులు ఎన్నికల దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయడానికి ఎవరి స్థాయిలో వారు కృషి చేస్తున్నారు. అందులో భాగంగా ధర్మవరం నుంచి పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి తరలి వెళ్ళడానికి సన్నద్ధమవుతున్నారు. జనాలను తరలించడంలో రెండు పార్టీలు (పరిటాల వర్సెస్ గోనుగుంట్ల) మధ్య పోటాపోటీ నెలకొంది. జనాలను తరలించడంలో రెండు వర్గాల మధ్య ఎప్పుడు ఏమి జరుగుతుందోనన్న ఆందోళన ప్రజల్లో మొదలైంది. జన సేకరణలో భాగంగా ఇప్పటికే వాహనాలను సైతం ఏర్పాటు చేసుకుంటున్నారు. వాహనాలు ఏర్పాట్లు కూడా తమదే పైచేయి కావాలని ఇరువర్గాలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఇక్కడ ప్రజల్లో మాత్రం క్షణం క్షణం ఏం జరుగుతుందోనన్న భయం ఏర్పడుతోంది. ఆ రెండు వర్గాల మధ్య రాజకీయ విభేదాలు ఈనాటివి కావు. గత పది సంవత్సరాలుగా ఈ రెండు కుటుంబాల మధ్య రాజకీయ విభేదాలు తారాస్థాయికి చేరుకున్నయని చెప్పొచ్చు. అవకాశం అంది వచ్చిన తమదే పై చేయిగా నిలవాలని ఆకాంక్ష రెండు వర్గాల మధ్య పాతుకుపోతోంది.

మిగతా 3లో



## నగరంలోని పాతూరులో వృద్ధుడు అనుమానాస్పద మృతి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని పాతూరు లో ఉన్న విద్యుత్ పవర్ ఆఫీస్ వద్ద వృద్ధుడు బాలయ్య (65) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి వన్ టౌన్ సీఐ రెడ్డప్ప తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బాలయ్య నగర శివారులోని నేషనల్ పార్క్ వద్ద ఉన్న వృద్ధాశ్రమంలో ఉంటూ జీవనం సాగించేవాడని తెలిపారు. శనివారం రాత్రి పూర్తిగా మద్యం సేవించి కిందపడి మృతి చెందినట్లు ఆయన నిర్ధారించారు. మృతికి గల కారణాలపై కేసు విచారించి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించడం జరిగిందన్నారు.

## భాస్కర్ ఫర్టిలైజర్స్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కోటంక శ్రీ గుంటి కింద సుబ్రమణ్య స్వామి రథోత్సవం, మాఘ మాసం నాలుగవ ఆదివారం సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన భక్తా దులకు భాస్కర్ ఫర్టిలైజర్స్ అధినేత గాండ్ల కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాజీ జడ్పిటిసి విశాలాక్షి, విజయ భాస్కర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అప్పుడే పుట్టిన చిన్నారుల నుంచి ఐదు సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులకు పల్స్ పోలియో రెండు చుక్కలు వేస్తే అంగవైకల్యం రాకుండా ఆరోగ్యంగా ఉంటారని వైద్యాధికారి డాక్టర్ సర్దార్ వలి తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ప్రాంతాల్లో చుక్కల ముందు కార్యక్రమాన్ని నిర్వహించారు. వజ్రకరూర్ సర్పంచ్ మోనాలిసా స్థానిక ఆరోగ్య కేంద్రంలో చిన్నారికి పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. డాక్టర్ సర్దార్ వలి మాట్లాడుతూ జాతీయ పోలియో నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఐదేళ్ల లోపు వయస్సు కలిగిన చిన్నారులకు 27 పోలియో కేంద్రాలు, మొబైల్ టీం ద్వారా 4282 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడానికి లక్ష్యం నిర్దేశించుకున్నట్లు తెలిపారు. మొదటిరోజు 4239 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసి 99 శాతం పూర్తిచేసినట్లు, మిగిలిన లక్ష్యాన్ని మంగళ, బుధవారాలలో ప్రతి ఇంటిని సందర్శించి మిగిలిన చిన్నారులను గుర్తించి చుక్కల మందు వంద శాతం లక్ష్యాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. గ్రామ సర్పంచులు శ్రీనివాసరెడ్డి, జయేంద్ర రెడ్డి, భూమా కమలమ్మ, లక్ష్మయ్య, ఇందిరమ్మ స్థానిక సచివాలయాల్లో చుక్కల మందు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సత్యనారాయణ, గురు ప్రసాద్, నాగ శంకర్, సుశీల, రమేష్, వైద్య ఆరోగ్య సిబ్బంది సుకన్య, జ్యోతి, భ్రమరాంబ, పద్మావతి, అనురాధ, భారతి, భవ్య, వరలక్ష్మి, లక్ష్మీకాంతమ్మ, శ్రావణి, ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన 20మంది టిడిపి కార్యకర్తలు



**కనేకల్, మేజర్ న్యూస్ :** కణేకల్ మండలం కొత్తపల్లి గ్రామం ఆదివారం పుల్లంపల్లి పెద్దిరెడ్డి మరియు రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తపల్లి గ్రామానికి చెందిన 20మంది టిడిపికి చెందిన కార్యకర్తలు రాయదుర్గం నియోజకవర్గం వై.యస్.ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో కండువాలు కప్పుకొని వైసిపి తీర్థం తీసుకున్నారు. టిడిపి పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మాటలకు కార్యకర్తలే నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రానున్న రోజులలో గ్రామాలనుండి వైసీపీ పార్టీలో వలసలు పర్వం ఇంకా పెరుగుతుందని దానిని ఎవరూ ఆపలేరన్నారని రామ్మోహన్ రెడ్డి అన్నారు.

## రా.. కదలిరా.. సభకు తరలి రండి

### జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లెల జయరాం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అంతపురం సత్యసాయి ఉమ్మడి జిల్లా పెనుగొండలో సోమవారం జరిగే రా కదలిరా సభకు టిడిపి నేత నారా చంద్రబాబునాయుడు విచ్చేస్తున్న సందర్భంగా అనంతపురం సత్యసాయి జిల్లాలోని వడ్డెర కులస్తులు అందరూ పెద్ద ఎత్తున తరలి రావాలని అనంతపురం సత్యసాయి ఉమ్మడి జిల్లాల వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు జయరాం పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బడుగు బలహీన వడ్డెర కులస్తుల అభివృద్ధి సంక్షేమం టిడిపి తోనే సాధ్యమని వడ్డెర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లెల జయరాం తెలిపారు. కార్యక్రమంలో వడ్డెర్ల సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు పల్లపు జయచంద్ర మోహన్, వడ్డెర్ల సంక్షేమ సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు ఇరగదిండ్ల నాగార్జున ,ప్రధాన కార్యదర్శి వేమల గోవిందరాజులు ఉపాధ్యక్షులు సంజీవిపురం రామాంజనేయులు ప్ర దాన కార్యదర్శి హనుమన్న పుట్టపర్తి నియోజకవర్గం పి. సుధాకర్ ఆమడగురు అధ్యక్షులు కిష్టప్ప పుట్టపర్తి అధ్యక్షులు వెంకటేశు ఒడిసి అధ్యక్షులు డాక్టర్ కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

# పనిచేయని నిఘా నేత్రం పెరిగిపోతున్న చోరీలు



**యాడికి, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలోని అతి పెద్ద మండలం యాడికి. 37గ్రామాలు ఉన్న మండల కేంద్రంలో రోజురోజుకు చోరీలు ఎక్కువ అవుతుంటే పోలీసులు చర్యలు ఏ విధంగా ఉన్నాయో అర్థమవుతుంది. గత నెల క్రితం నుంచి యాడికి ఎస్ఐ బదిలీ కావడం ఈ చోరీలు ఎక్కువ కావడం జరుగుతుంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా గతంలో ఉన్న తాడిపత్రి డిఎస్పి, యాడికి ఎస్సై ఆధ్వర్యంలో ప్రధాన వీధుల్లో నిఘా నేత్రమంటూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అవి రెండు మూడు చోట్ల తప్ప మిగతా చోట్ల నిఘా నేత్రాలు పనిచేయడం లేదు. దీంతో దొంగతనాలకు దొంగలకు మరింత అణువుగా మారిపోయింది. గతంలో ఎస్ఐ ఉన్నప్పుడు రాత్రులు గస్తీ నిర్వహించేటోళ్లు ప్రస్తుతం ఆ ఊసు లేకుండా పోయిందని ప్రజలు విమర్శిస్తున్నారు. గత రెండు రోజుల క్రితం మండల కేంద్రంలోని కుంటలో మూడు దుకాణాల్లో ఒకటే సారి చేరి జరగడం పోలీసుల్నిగా ఎంత మటుకు ఉందో అర్థం చేసుకోవచ్చు. గత నెల క్రితం ఒక బంకు నిర్వాహవుడికి చిన్నపాటి అంగడిని పెట్రోల్ పోసి దగ్ధం చేశారు వారు చేసేదేమీ లేక పోలీసులకు తెలిపిన ప్రయోజనం లేదని నిస్సాయ స్థితిలో బాధితులు ఉన్నారు. అంతేకాక కుంటకట్ట ఏరియాలో మద్యం బాబులు అర్ధరాత్రి వరకు మద్యం తాగుతూ వివిధ బజ్జి కొట్టు వద్ద పానీపూరి బండి వద్ద రౌడీ మాములు వసూలు చేయడమే కాక వారు అడిగింది ఇవ్వకపోతే ఉదయానికి నీ బంకు లేపేస్తామంటూ బహిరంగంగా చెప్పడం పోలీసుల వ్యవస్థ ఎంత మటుకు పనిచేస్తుందో అందుకు నిదర్శమని చెప్పుకోవచ్చు. ఇప్పటికైనా అధికారులు యాడికికుంటపై డేగ కన్ను నిర్వహిస్తే తప్ప చిల్లర దొంగతనాలు రౌడీమాములు అరికట్టవచ్చని చెప్పవచ్చు. గతంలో ఉన్న పోలీసులు మద్యం బహిరంగ సేవిస్తున్న వారిపై కేసులు నమోదు చేసేవారు ప్రస్తుతం అలాంటివి చర్యలు కనిపించడం లేదని వివిధ వ్యాపారస్తులు ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు. నూతనంగా వెబ్ సిఐ బాధ్యతలు చేపట్టినప్పుడు నుంచి ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ప్రజలు విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు రౌడీ మాముళ్ళపై చిల్లర దొంగతనాలపై దృష్టి పెడితే ప్రశాంతత అనేది ఉంటుందని ప్రజలు బహిరంగ విమర్శిస్తున్నారు.

## రైలు కిందపడి యువకుడు మృతి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని నాయక్ నగర్ సమీపంలో రైలు కింద పడి యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. నగరంలోని నాయక్ నగర్ కు చెందిన నందినేని మణి వర్మ (17) అనే యువకుడు ఆదివారం తెల్లవారు జామున రైలు కింద పడి మృతి చెందినట్లు స్థానికులు గుర్తిం చారు. విషయాన్ని రైల్వే పోలీసులకు అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న వారు మృతదేహాన్ని గుర్తించారు. ఈ సంఘటనకు సంబంధించి ప్రమాదవశాత్తు జరిగిందా లేక ఆత్మహత్య చేసుకున్నాడా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు వెల్లడించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కండువా కప్పిన వారికే కండువా వేస్తున్న కాంగ్రెస్ పార్టీ



**కనేకల్, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రం నందు శనీశ్వర దేవాలయ ఆవరణలో గత నెలలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కోరి నాగరాజు ఆధ్వర్యంలో మండల కన్వీనర్ గా మహబూబ్బాషా అనే వ్యక్తి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదే వ్యక్తికి ఆదివారం రోజు రాయదుర్గం భంభం స్వామి దేవాలయం ఆ వారంలో మరొకసారి కండువా వేసి పార్టీలో చేరినట్లు ప్రకటించడం, వేసిన వారికే కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించడం గత నెలలో చేరినట్లు చూసిన ప్రజలు మరి కండవా వేయడంతో ప్రజలు తెల్లబోయారు. ఇష్టం లేకుండా బలవంతంగా కండవ వేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. కాంగ్రెస్ పార్టీ బలవంతం చేయకుండా నాయకులు ఇంటింట ప్రచారం చేస్తూ ప్రజల కష్టాలు తెలుసుకుంటూ పోరాడాలి కాని కండువాలు వేసిన వారికే వేసినంత మాత్రాన కాంగ్రెస్ పార్టీ బలోపేతం కాదని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ఘనంగా పల్స్ పోలియో..



**నిండు జీవితానికి రెండు చుక్కలు**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం ఎద్దులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యులు డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ ఆదివారం మండల వ్యాప్తంగా పల్స్ పోలియో విజయవంతం అయిందన్నారు. మొత్తం 47 బూతులలో 6174 మంది చిన్నపిల్లలకు గాను మొదటి రోజు 5966 చిన్న పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగిందని, 97% వేయడం జరిగిందని, అలాగే నేపు, రేపు ప్రతి ఇంటికి తిరిగి ఏ ఒక్కరికి మిస్ కాకుండా పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని వైద్యులు సుధాకర్ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పోలియోను సమూలంగా పారద్రోలాలి

మొదటి పేజీ తరువాయి

అన్నారు. 0-5 ఏళ్ల మధ్యనున్న పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, ఆరోగ్య శ్రీ కింద వైద్య సేవలు అందిస్తున్నారని, నాడు- నేడు కింద ఆస్పత్రులలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, వైద్యానికి ప్రాధాన్యత ఇవ్వడం ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు. నగరపాలక సంస్థ మేయర్ వసీం మాట్లాడుతూ పోలియోను సమూలంగా నిర్మూలించాలన్న ఉద్దేశంతో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. పిల్లలందరికీ ఖచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈరోజు పోలియో చుక్కలు వేయించుకోని వారు సోమ, మంగళ వారాల్లో పోలియో చుక్కలు వేయించుకోవాలన్నారు. నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి మాట్లాడుతూ పోలియోను సమూలంగా పారద్రోలాలని, 0-5 ఏళ్ల మధ్యనున్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈరోజు ఎవరైనా మిస్ అయి ఉన్న సోమ, మంగళ వారాల్లో నిర్వహించే డోర్ టు డోర్ కార్యక్రమంలో పోలియో చుక్కలు వేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఐఓ యుగంధర్, మెడికల్ ఆఫీసర్ గంగాధర్ రెడ్డి, డెమో ఉమాపతి, డిప్యూటీ డెమోలు గంగాధర్, త్యాగరాజు, మెడికల్ ఆఫీసర్ డా.హనీఫ్ జావేద్, వైద్య సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పోలియో రెండు చుక్కలతో మీ బిడ్డల భవిష్యత్తు బంగారం

### - మాల్యం మాజీ ప్రెసిడెంట్ బ్రహ్మయ్య

**కనేకల్, మేజర్ న్యూస్ :** మీ పిల్లలకు రక్షణ కల్పించడంలో తల్లిదండ్రులు ఎలాంటి తప్పులు చేయవద్దు అని, పోలియో రెండు చుక్కలు ప్రతిసారి ఇవ్వండి మీ పిల్లల భవిష్యత్తును బంగారం చేసుకోండని మాల్యం గ్రామం మాజీ సర్పంచ్ బ్రహ్మయ్య అన్నారు. పోలియోపై విజయం సాధించడంలో దేశానికీ ప్రతి ఒక్కరు తోడ్పడలన్నారు. మీ 0-5 సంవత్సరాల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు ఇప్పించండి. ఆదివారం మాల్యం గ్రామంలో బ్రహ్మయ్య చేతుల మీదుగా పసి బిడ్డలకు పోలియో చుక్కలు వేస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ప్రెసిడెంట్ బ్రహ్మయ్య మాట్లాడుతూ పోలియో చుక్కలు వేయడంలో తల్లిదండ్రులు నిర్లక్ష్యం వహించకూడదన్నారు. నిర్లక్ష్యం వహించిన భారీ మూల్యం చెల్లించాలన్నారు ప్రతి ఒక్కరూ పోలియో చుక్కలు వేయించి తమ బిడ్డలను అవిటి వాళ్ళు కాకుండా చూసే బాధ్యత ప్రతి ఒక్క తల్లిదండ్రుల పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిలాన్, భాష తదితరులు పాల్గొన్నారు.

## కల్యం గ్రామంలో ఇళ్ల పట్టాల పంపిణీ



డి హీరేహాళ్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కల్యం గ్రామం నందు గ్రామ సర్పంచ్ నాగరాజు, ఎంపీటీసీ సభ్యులు సురేష్ అధ్యక్షతన పేద ప్రజలకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగరాజు మాట్లాడుతూ జగన్ సొంత ఇల్లు లేని నిరుపేదల కష్టాలను పాదయాత్రలో కళ్లారా చూశారని ఈసందర్భంగా ఇంత పెద్ద ఎత్తున ఇళ్ల పట్టాల పంపిణీకి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చడం కోసం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. ఇళ్ల పట్టాల పంపిణీ వాయిదా పడ్డానికి రాజకీయ దురుద్దేశాలు కారణమని పేదలకు మేలు జరుగుతుంటే పసుపు పార్టీ నాయకుల ముఖాలు ఎరుపు రంగుకు మారుతున్నాయి అంటూ వివరించారు. ఇంటి స్థలం ఇవ్వడమే కాదు ఇల్లు కూడా కట్టించి ఇస్తామని కాలనీలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని కొత్తగా గ్రామాలలో వైయస్సార్ జగనన్న కాలనీలు రాబోతున్నాయని, అద్భుతంగా గ్రామాల్లో పేదల సొంతింటి కల నెరవేరుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో విఆర్వో మంజునాథ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మొదలైన వేసవి తాగునీటి కష్టాలు



### కనేకల్ పంచాయతీలోనూ ఆదనపు మోటార్ల కరువు

### మరమ్మత్తులు వచ్చాయంటే నాలుగు రోజులు నీళ్లు బంద్

కనేకల్, మేజర్ న్యూస్ : ఎండాకాలం వచ్చిందంటనే త్రాగునీటికి సమస్య తీర్చేందుకు అధికారులు ప్రజా ప్రతినిధులు నానా తండా పడుతుంటారు, కానీ సమస్య రాకముందే ఎండాకాలం తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు అటు అధికారులు గానీ ఇటు ప్రజాప్రతినిధులు గాని ఏమాత్రం ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోకపోవడం వల్లనే మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ తాగునీటి సమస్యలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ఎర్రగుంట గ్రామంలో మరియు పూలచెర్లలో త్రాగునీటికి ప్రజలు నానా కష్టాలు త్రాగునీటి కోసం కిలోమీటర్ల దూరంలో ఉన్న పంపు సెట్లను ఆశ్రయించి తోపుడు బండ్లపై నీరు తెచ్చుకొని కాల కృత్యాలు తీర్చుకుంటారు. గ్రామీణ ప్రాంత ప్రజలు గత ఐదు రోజుల నుండి యర్రగుంట గ్రామం లో త్రాగు నీటి సమస్య మొదలైంది. ఎండాకాలం మొదటి దశలోనే ఇంత ఇబ్బందులు ఉంటే ఎండాకాలం పోను పోను ఎలాంటి ఇబ్బందులు పడాల్సి వస్తుందో అన్న ఆందోళనలో ప్రజలు ఉన్నారు. ఈ విషయంపై స్థానిక పంచాయతీ సిబ్బంది పట్టించుకున్న పాపాన పోలేదంటూ మండిపడుతున్నారు. కనేకల్ మేజర్ పంచాయతీలో కూడా మోటారు చెడిపోయిందంటే చాలు నాలుగైదుల రోజులపాటు ఆ కాలనీలకు నీళ్లు బంద్ కావడం సరా మామూలు అయింది. మేజర్ పంచాయతీలో కూడా అదనంగా మోటర్ లేకపోవడం అధికారులు నిర్లక్ష్యంగానే ప్రజలు భావిస్తున్నారు. గ్రామంలో ఎక్కడ నీటి కొళాయిలు అందుబాటులో ఉంటే అక్కడికి వెళ్లి తోపుబండి సహాయంతో దాహార్తిని తీర్చుకోవాల్సి పరిస్థితి ఏర్పడిందని ప్రజలు వాపోతున్నారు. స్థాయి అధికారులు గ్రామంలో పర్యవేక్షణ చేసి నీటి కష్టాలను తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

## పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే పోలియో చుక్కలు వేయించాలి

### రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్.

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: పిల్లలు ఆరోగ్యంగా ఉన్న ఇల్లు సుఖశాంతులతో ఉంటుందని రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 5 సంవత్సరాలలోపు వయస్సు గల పిల్లలకు పోలియో రాకుండా నివారించడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమం తీసుకురావడం జరిగిందని అందులో భాగంగా ఆదివారం రుద్రంపేట గ్రామంలోపల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలను వేయడం జరిగిందన్నారు. ఆదివారం ఎవరైన పోలియో చుక్కలు వేయించని వారి తప్పకుండా సోమవారం పిల్లలందరికి వారి తల్లులు నిండు జీవితానికి రెండు చుక్కలు వేయించి పిల్లలకు పోలియో రాకుండ నివారించి పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



### సంకల్ప యాత్రకు అధిక సంఖ్యలో

## వైయస్సార్సీపి శ్రేణులు తరలిరండి

### వైయస్సార్సీపి మండల నాయకులు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కాలువపల్లి గ్రామంలో మంగళవారం చేపట్టిన సంకల్ప యాత్ర మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి తనయుడు ప్రణయ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించ బడుతుంది. కావున మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని ఎంపీపీ పెద్దన్న, జడ్పీటీసి మమత త్రిలోక్ రెడ్డి, మండల కన్వీనర్ మచ్చన్న, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, సింగల్ విండో అధ్యక్షులు శివలింగప్ప తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు యువ నేత ప్రణయ రెడ్డి ఆధ్వర్యంలో విజయ సంకల్ప యాత్ర కాలువపల్లిలో జరుగును కాబట్టి మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు బెలుగుప్ప మండల కేంద్రం శ్రీ ఎర్రితాత దేవాలయం నుంచి ర్యాలీగా బయలుదేరడం జరుగుతుం దని కావున ఆవులన్న సింగల్ విండోడైరెక్టర్, ఎంపీటీసీలు, సర్పంచులు సీనియర్ నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు తమ ద్విచక్ర వాహనాలలో, ఫోర్ వీలర్ వాహనాల నందు ర్యాలీగా కాలువపల్లి గ్రామానికి బయలుదేరడం జరుగుతుందని కావున నాయకులు కార్యకర్తలు తప్పనిసరిగా వారి వారి వాహనాల్లో రెండు గంటల లోపు శ్రీ ఎర్రి తాత దేవాలయం దగ్గరకు చేరుకోవాల్సిందిగా తెలపడం అయినది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామి రెడ్డి, పురుషోత్తం రాజు తదితరులు పాల్గొన్నారు.



## నిండు జీవితానికి రెండు చుక్కలు

### మండల వ్యాప్తంగా 97శాతం పోలియో చుక్కలు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : నిండు జీవితానికి రెండు చుక్కలు పోలియోపై విజయం సాధిద్దాం పోలియో చుక్కలు వేయిద్దాం పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం అని ఆదివారం పోలియో చుక్కలు కార్యక్రమం బెలుగుప్ప మండలంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 36 కేంద్రాలలో పోలియో చుక్కలు వేయడం జరిగింది డాక్టర్ కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రెండు పీహెచ్సీలో 4790మంది పిల్లలకు గాను 4648మంది పిల్లలకు (97.05%) పోలియో చుక్కలు వేయడమైనదని, ఎర్రగుడి, గంగవరం గ్రామ సమీపంలో తాత్కాలిక నివాసంలో ఉంటున్న వలస వచ్చిన వారి పిల్లలకు పోలియో చుక్కల సందర్భంగా మొబైల్ టీం వారు సుమారు 32మందికి పోలియో చుక్కలు వేయడం జరిగిందని అలాగే బెలుగుప్ప మండల కేంద్రంలో సచివాలయం1 ఎస్సీ కాలనీ ఎంపీపీ స్కూల్ ఎర్రితాత గుడి దగ్గర అంగన్వాడి కేంద్రాలలో పల్స్ పోలింగ్ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బరాజు పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు పాల్గొని పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, డాక్టర్ రిషికేష్ హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణ, ఏఎన్ఎం లు రాధమ్మ, మౌనిక, భవాని, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా ప్రారంభమైన బుగ్గ రామలింగేశ్వరుని బ్రహ్మోత్సవాలు

తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడపత్రి పట్టణంలో మహాశివరాత్రి పురస్కరించుకొని పెన్నా నది ఒడ్డున వెలసిన దక్షిణ కాశీగా పిలవబ డే బుగ్గ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఆలయాన్ని విద్యుత్ దీప కాంతులతో సుందరంగా అలంకరించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం మొదటిరోజు గా ఉదయం స్వామికి రుద్రాభిషేకం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంకాల సమయంలో గణపతి పూజ పుణ్యహావచనం పంచాంగ్య సంప్రోక్షణ మృత్సంగ్రహణ అంకురారోపణ శైవాస్త్రా తీర్థావాహన కార్యక్రమాలు ఆలయ అర్చకులు నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం వివిధ రకాల పూల అలంకరణతో పార్వతీ, పరమేశ్వరులు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ బ్రహ్మోత్సవాలు ఆదివారం మొదలై 13వ తేదీ బుధవారం వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు శంకరాచార్యులు తెలిపారు.

## ధర్మవరంలో టెన్షన్.. టెన్షన్..

మొదటి పేజీ తరువాయి

వీరి విభేదాలు చివరికి సామాజిక మాధ్యమాల వరకు వెళ్లే స్థాయికి చేరుకుంది. పరిటాల వర్గం సామాజిక మాధ్యమాల ద్వారా పరోక్షంగా విమర్శనాస్త్రాలు గుప్పిస్తోంది. 2019 ఎన్నికల్లో ఓడిపోయాక పట్టుమని 20రోజులు కూడా తెలుగుదేశం పార్టీలో ఉండలేని వ్యక్తి ఎన్నికల ముందు యుద్ధం చేస్తాడట... లక్ష మెజార్టీతో గెలుస్తాడంట అంటూ విమర్శనాస్త్రాలు విసురుతున్నారు. పార్టీలో ఉంటూ.. పసుపు చొక్కా వేస్తాడు. టైం బాగా లేకపోతే మళ్లీ నాదే కాషాయం పార్టీ అంటాడు అంటూ పరిటాల అనుచరులు సామాజిక మాధ్యమాల్లో విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. వీరి విమర్శలకు దీటుగా గోనుగుంట్ల వర్గాలు కూడా దీటుగా సమాధానం చెబుతూ కౌంటర్లు వేస్తున్నారు. దీంతో రెండు వర్గాల మధ్య ఎప్పుడు ఏమి జరుగుతుందో అన్న ఆందోళన ఇక్కడ ప్రజల్లో నెలకొంటోంది. సోమవారం ఇరువర్గాలు జనాలను తరలించడంలో పోటీ పడుతున్నారు. ఒకరికొకరు తమదే పై చేయి కావాలని పట్టుదలతో ముందుకు పోతుండడం వల్ల ఆ వర్గాల్లో భయందోళనలు రేకెత్తిస్తున్నాయి. చంద్రబాబు నాయుడు రా కదలిరా కార్యక్రమం ముగిసే వరకు ఎప్పుడు ఏమి జరుగుతుందో అన్న ఆందోళనలు నెలకొంది. ఈ కార్యక్రమంలో ఎటువంటి విభేదాలు రాకుండా సామరస్యపూర్వకంగా సమావేశం ముగిసేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

## మద్యం అమ్ముతున్న వ్యక్తి ఇంటిపై పోలీసుల దాడులు

రాయదుర్గం, మేజర్ న్యూస్ : రాయదుర్గం పట్టణం చంద్రబాబు నాయుడు కాలనీ నందు ఇంటి ముందర ఒక వ్యక్తి మందు అమ్ముతున్నదని రాబడిన సమాచారం మేరకు ఆదివారం ఉదయం 10గంటల సమయంలో రాయదుర్గం యుపిఎస్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం శ్రీనివాసులు మరియు తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. చంద్రబాబు నాయుడు కాలనీకి చెందిన రాంపురం రమేష్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 30హైవార్డ్ చీర్స్ విస్కీ 90ఎంఎల్ టెట్రా పాకెట్స్ ను స్వాదీనపరచుకొని అతనిపై సిఆర్.ఎన్ఎం:37/2024 యు/ఎస్ 34(ఎ) ఆఫ్ ఎపి ఎక్సైజ్ యాక్ట్‌గా కేసు నమోదు చేయడం జరిగింది.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

అనంతపురం, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో ఆదివారం వాసవి కళ్యాణ కళ్యాణ మండపం నందు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు బెంగళూరు శంకరానంద హాస్పిటల్ వారిచే వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు 132మంది హాజరు కాగా 95మంది ఆపరేషన్ కొరకు ఎంపికయ్యారు. అనంతరం లైన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు తిరుపతి నాయుడు డాక్టర్ మురళి మాట్లాడుతూ లైవ్ క్లబ్ ఉద్దేశం ప్రతి ఒక్కరికి సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈ సమస్త స్థాపించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఏది ఏమైనా మేము కూడా ఈ లైన్స్ క్లబ్ సభ్యులుగా ఉండటం గతంలో చేసుకున్న పూర్వజన్మ సుకృతం ఎందుకంటే సేవ చేయడానికి ఇది ఒక ప్లాట్ ఫార్ములా ఉపయోగపడుతుందన్నారు. ఈ మానవ జీవితంలో కంటి చూపు లేకపోతే మానవజన్మ వృధా అన్నారు. ఏది ఏమైనా రాబోయే రోజుల్లో కూడా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది లైవ్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి...

## నూతన బ్రహ్మరథం తయారీకి ముమ్మర చర్యలు

మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే భక్తాదులు కానుకలు, విరాళాల రూపంలో నూతన రథం తయారీకి రూ.96,45,091లక్షలు సమర్పించినట్లు గుర్తు చేశారు. ఈ మహత్తర రథ నిర్మాణపు పనులు నిర్విఘ్నముగా కొనసాగుటకు భక్తాదులు పెద్ద ఎత్తున విరాళాలు సమర్పించి, దైవ కార్యములో పాలుపంచుకుని, స్వామి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నట్లు ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు, గుండు రావ్, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, భక్తులు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా, ఉత్సాహంగా రాతిదూలం లాగుడు పోటీలను ప్రారంభించిన ఆలూరు సాంబశివారెడ్డి

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కల్లూరు గ్రామం పామిడి పెన్నానది సమీపంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ క్షేత్రపాల కొండ శింగరప్ప స్వామి తిరుణాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి, శింగనమల



వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఎం. వీరాంజనేయులు స్వామి వారిని దర్శించుకున్నారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో రాతి దూలం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలూరు సాంబశివరెడ్డి మాట్లాడుతూ.. రైతులను ప్రోత్సహించడానికి గ్రామీణ ప్రాంతాల్లో ఎద్దుల రాతి దూలం పోటీలను నిర్వహించడం సంతోషకరమన్నారు. గతంలో కల్లూరు నుంచి కొండపై కొలువైన సింగరప్ప స్వామిని దర్శించుకోవడానికి భక్తులు రోడ్డు మార్గం లేక తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు. ఈ విషయాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి దృష్టికి తీసుకురావడంతో ఆమె వెంటనే స్పందించి నూతనంగా తారురోడ్డు నిర్మించారన్నారు. కొండపైకి రోడ్డు నిర్మించడంతో గ్రామస్తులు భక్తులు ఎమ్మెల్యే దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కణంపల్లి నరేందర్ రెడ్డి, ఎంపీపీ వెంకట్ నారాయణ, బివిఎస్ రామాంజనేయులు,బృందావనం రామాంజనేయులు వైఎస్సార్సీపీ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జేసి



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని గత ఐదు రోజులుగా నూతనంగా పున ప్రతిష్ట చౌడేశ్వరి ఆలయంలో ఆదివారం తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ప్రభాకర్ రెడ్డికి సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నెంబర్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి, గండికోట లక్ష్మణ్, మధురాజు, దేరంగుల నాగ శేఖర్ తో పాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పారిశ్రామికవేత్తకు ఘనంగా సన్మానం



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాయల్ చెరువు గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త సివి రమణారెడ్డికి ఆదివారం ఘనంగా సన్మానం చేశారు. చౌడేశ్వరి ఆలయంలో ఆయనకు వేద పండితులు శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానం చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బాల రమేష్ బాబు, ఉడుముల లక్ష్మయ్య, వి హరికృష్ణ, బండారు శేఖర్, కాసా చంద్రమోహన్, కోట చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# అప్పులు తేవాలి.. అన్నం పెట్టాలి!!

మొదటి పేజీ తరువాయి



అనంతపురము జిల్లాలో ఎస్సీ సంక్షేమ హాస్టళ్లు 58, ఎస్టీ సంక్షేమ హాస్టళ్లు 5, బీసీ సంక్షేమ హాస్టళ్లు 56 ఉన్నాయి.ఈ హాస్టళ్లకు రావాల్సిన డైట్ బిల్లులు దాదాపు 5 నుంచి రూ.6 కోట్లు రూపాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. అనంతపురము జల్లాలో ఎస్సీ సంక్షేమ హాస్టళ్లకు అక్టోబర్, నవంబర్, డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి.. ఐదు నెలల డైట్ బిల్లులు జమ కాలేదు. ఎస్టీ సంక్షేమ హాస్టళ్లకు నవంబర్, డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నాలుగు నెలల డైట్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. బీసీ సంక్షేమ హాస్టళ్లకు నవంబర్, డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నాలుగు నెలల సంబంధించి డైట్ బిల్లులు ప్రభుత్వం చెల్లించలేదు. తాడిపత్రి డివిజన్‌లో ప్రీ మెట్రిక్ బీసీ సంక్షేమ హాస్టళ్లకు సెప్టెంబర్ నెల నుంచి ఫిబ్రవరికి ఇప్పటి వరకు దాదాపు ఐదు నెలలుగా డైట్ బిల్లులు జమ చేయలేదు. బిల్లులు చెల్లించకపోవడంతో వార్డెన్లు ప్రతి నెల నిత్యవసరుకులు తెచ్చే దుకాణాల యాజమనులకు కూడా ఐదు నెలలు డబ్బులు చెల్లించకపోవడంతో ఇక తాము సరుకులు ఇవ్వమని తెగేసి చెబుతుండటంతో వార్డెన్లు పడుతున్న ఇబ్బందులు అన్నిఇన్నీ కావు.

### పెండింగ్ డైట్ బిల్లులు వెంటనే జమ చేయాలి



సంక్షేమ హాస్టళ్లను ఇటీవల ఎస్ఎఫ్ఐ కమిటి తనిఖిలు చేశామన్నారు. ప్రభుత్వం మెను వార్డెన్లు అమలు చేస్తున్నా డైట్ బిల్లులు నెలల తరబడి అందకపోవడంతో విద్యార్థులకు అందించాల్సిన భోజనం, కూరలు అందించడంలో నాణ్యత తగ్గినట్లు గుర్తించాం. వైసీపీ ప్రభుత్వం సంక్షే మ పథకాలు పేరుతో ఎన్నికల ముందు డబ్బులు ప్రజల ఖాతాల్లో వేసు కుంటూ పోతున్న దని, హాస్టళ్ల విద్యార్థులకు ప్రతి నెల చెల్లించాల్సిన డైట్ బిల్లులు నెలల తరబడి చెల్లింపులో ఎందుకు ఆలసత్వం వహిస్తోం దని ప్రశ్నించారు. విద్యార్థులు ఓటు వేయరని నిర్లక్ష్యం వహిస్తుందా అని ప్రశ్నించారు. డైట్ బిల్లులు వెంటనే చెల్లించకపోతే హాస్టళ్ల విద్యార్థుల కలసి పోరాటం ఉధృతం చేస్తాం

**పరమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి**

### హాస్టళ్ల విద్యార్థుల సంక్షేమం ప్రభుత్వానికి పట్టదా ?

ప్రభుత్వ హాస్టళ్లల్లో అందరూ గ్రామీణ పేద విద్యార్థులే ఉంటూ చదుకుంటున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వ పేదల సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వరుస బటన్‌లు నొక్కుతూ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజల ఖాతాల్లో డబ్బు జమచేస్తున్నారు. మరి ప్రభుత్వ హాస్టల్లో ఉన్న పేద విద్యార్థుల సంక్షేమం సీఎం జగన్‌కు పట్టదా? అని ప్రశ్నించారు. ఐదారు నెలలుగా డైట్ బిల్లులు చెల్లించకపోతే మెను ప్రకారం విద్యార్థులకు వార్డెన్లు నాణ్యమైన భోజనం ఎలా అందిస్తారని ప్రశ్నించారు.

**ఏ.కుళ్లాయిస్వామి,**
**ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి**

### నిధులన్ని సంక్షేమ పథకాలకు మళ్లించడమే కారణమా ?

రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తుండంటతో రాష్ట్ర ప్రభుత్వం నిధులన్ని సంక్షేమ పథకాలకు మళ్లించడంతోనే హాస్టళ్లకు డైట్ బిల్లులను కూడా చెల్లించలేని దారుణ పరిస్థితులు నెలకొన్నాయని విద్యార్థి సంఘాలు విమర్శిస్తున్నాయి. గత నెల నుంచి వాలంటీర్లకు ప్రతిభపురస్కారాలు, రైతు భరోసా, జగనన్న వసతి దీవెన, లాంటి పథకాలకు వందల కోట్ల రూపాయిలు వరుసగా రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తూ వస్తున్నదని, అందుకే ప్రభుత్వ ఖజనాలో డబ్బులు లేక నెలల తరబడి డైట్ బిల్లులు హాస్టళ్లకు చెల్లించకుండా పేద విద్యార్థులకు అన్యాయం చేస్తున్నదని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలకు డబ్బులు ఇవ్వడానికి తప్పు పట్టడం లేదని.. సంక్షేమ హాస్టళ్లకు ఇవ్వాల్సిన డైట్ బిల్లులు చెల్లించకుండా నిధులు మళ్లీంచడాన్ని తప్పు పడుతున్నామని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న డైట్ బిల్లులను చెల్లించకపోతే పెద్ద ఎత్తున సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులతో కలసి పోరాటం చేస్తామని జిల్లాలోని విద్యార్థి సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

### డిసెంబర్ నుంచే డైట్ బిల్లులు పెండింగ్ ఉన్నాయి

**కుష్బుకొఠారి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిడి**



జిల్లాలోని బీసీ సంక్షేమ హాస్టళ్లకు నవంబర్ నెల వరకు డైట్ బిల్లులు జమ అయ్యాయి. డిసెంబర్ నెలకు సంబంధించి డైట్ బిల్లు కూడా సీఎఫ్ఎం ఎస్‌లో పెట్టాము. త్వరలోనే డిసెంబర్ డైట్ బిల్లులు జమ కావచ్చు. జనవరి, ఫిబ్రవరి నెలల డైట్ బిల్లులు సీఎఫ్ఎంఎస్‌లో నమోదుకు అప్షన్ ఇవ్వలేదు. అప్షన్ ఇచ్చిన వెంటనే ఈ రెండు బిల్లులు కూడా పంపుతాం.

### డైట్ బిల్లులు ఫండ్ క్లియరెన్స్‌లో ఉన్నాయి

**-మధుసూదన్‌రావు, సాంఘిక సంక్షేమ శాఖ జెడి**

ఎస్సీ సంక్షేమ హాస్టళ్లకు సంబంధించి అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలల డైట్ బిల్లులు ట్రెజరీలో ఆమోదం పొందాయి. ప్రస్తుతం ఫండ్ క్లియరెన్స్‌లో ఉన్నాయి. ఫైనాన్స్ క్లియర్ ఇస్తే వెంటనే ఈ మూడు నెలల బిల్లులు జమ అవుతాయి. జనవరి, ఫిబ్రవరి నెలలవి కూడా డైట్ బిల్లులు రెడీ అయ్యాయని, అయితే సీఎఫ్ఎంస్ అకౌంట్ ఫ్రీజులో పెట్టడంతో ట్రెజరీకి వెళ్లడం లేదు.

### మరో పదిరోజుల్లో డైట్ బిల్లులు జమ

**- రామాంజినేయులు, గిరిజన సంక్షేమ అధికారి**

జిల్లాలోని ఐదు ఎస్టీ గిరిజన హాస్టళ్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న డైట్ బిల్లులను సీఎఫ్ఎంఎస్‌లో అప్‌లోడ్ చేశాం. ప్రస్తుతం బిల్లులు ప్రాసెస్‌లో ఉన్నాయి. మరి పది రోజుల్లో ఎస్టీ హాస్టళ్లకు పెండింగ్‌లో ఉన్న డైట్ బిల్లులు జమ అవుతాయి.

# ఇల్లు అలకగానే పండగ అవ్వదు రెడ్డి

- పార్టీలో బలవంతపు చేరికలు పార్టీ వినాశనానికి కారణం
- బలవంతంగా వేసే కండువాలు ఎక్కువ రోజులు నిలబడవు ప్రకాష్ రెడ్డి
- సమస్యలు సృష్టించి, భూ వివాదాలను అడ్డంపెట్టుకుని పార్టీ కండువాలు వేస్తావాలి..
- అలాంటి కండువాలు ఎంతసేపు ఉంటాయి..
- తెలుగుదేశం పార్టీకి నిజమైన సైనికులు ఉన్నారు.. వారిని బెదిరించలేవు
- ఇలా బలవంతపు కండువాలతో నవ్వుల పాలు కాక తప్పదు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :**

ఎవరైనా ఒక పార్టీపై అభిమానంతో రావాలి... అలాంటి వారికి కండువాలు వేస్తే... దానిని హుందాగా భావిస్తారు. కానీ మన రాప్తాడు ఎమ్మెల్యే తోపు మాత్రం బలవంతంగా కండువాలు వేసి నవ్వుల పాలవుతున్నారు. సమస్యలు సృష్టించి, భూవివాదాలను, ఆస్తి తగాదాలను అడ్డం పెట్టుకొని బెదిరించి బలవంతంగా కండువాలు వేస్తే ఎన్ని రోజులు నిలబడుతాయని... వైసిపి నాయకులే ఆయనను ప్రశ్నిస్తున్నారు. తాజాగా ఇలాగే బలవంతంగా కండువాలు వేసి నవ్వుల పాలయ్యారు. రాప్తాడు నియోజకవర్గం కనగానపల్లి మండలం తూముచెర్ల గ్రామ సర్పంచ్ బంగి మల్లేష్ వైసీపీలోకి చేరిన 24 గంటలు గడవకముందే మళ్లీ తెదేపా కండువా వేసుకున్నాడు. మల్లేష్ మాట్లాడుతూ నన్ను మభ్య పెట్టి పార్టీలోకి చేర్చుకున్నారని ఆయన తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న యువనేత పరిటాల శ్రీరామ్, మాజీ మంత్రి పరిటాల సునీత ఆయనకు ధైర్యం చెబుతూ ఎవ్వరికీ




భయపడా ల్సిన అవసరం లేదు... వచ్చేది తెలుగుదేశం పార్టీనే మీకు అండగా తప్పకుండా మేం ఉంటాం... అని భరోసా కల్పించారు. దీంతో ఆయన పరిటాల క్యాంపు కార్యాలయంలో యువనేత పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో తిరిగి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. మరొకవైపు ఈరోజు ఉదయం ఆత్మకూరు మండల కేంద్రంలోని 8వ వార్డు మెంబెర్ చాకలి ఎర్రిస్వామి గారికి బలవంతంగా వైకాపా కండువా వేయగా మధ్యాహ్నానికి తిరిగి మండల తెదేపా నాయకులు, బాలాజీ గార్ల ఆధ్వర్యంలో తెదేపా గూటికి చేరుకోవడం జరిగింది. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఆయన సోదరులు గత కొన్ని రోజులుగా ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారని నియోజకవర్గంలో తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎక్కడైనా భూ వివాదాలు, ఆస్తి తగాదాలు ఉంటే.. అక్కడ జోక్యం చేసుకొని తాము పరిష్కరిస్తామని చెప్పి పార్టీ కండువాలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలా కండువాలు వేసుకున్న చాలామంది నాయకులు తిరిగి మళ్లీ తెలుగుదేశం పార్టీలోకి వస్తున్నారని అంటున్నారు. వైసీపీలో ఉన్న నాయకులే అక్కడ సహించలేకపోతు న్నారని అందుకే ఇటీవల తెలుగుదేశం పార్టీలోకి జోరుగా వలసలు కొనసాగుతున్నాయని అంటున్నారు. పక్క పార్టీ వారికి బలవంతంగా కండువాలు వేయడం మానేసి ముందు నీ పార్టీ నాయకులను కాపాడుకోవాలని ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు సూచిస్తున్నారు. అలాకాకుండా ఇలాంటి బలవంతపు చేరికలు జరిగితే నవ్వుల పాలు కాక తప్పదని అంటున్నారు..

## చుక్కల మందు వేయిద్దాం.. పోలియోను అరికడదాం

### సిడబ్ల్యుసి సభ్యులు సునీతా రఘువీరా రెడ్డి దంపతులు



**మడకశిర మేజర్ న్యూస్ :** చిన్నారుల పాలిట మరణ శాసనం, వైకల్యాన్ని లిఖిస్తున్న పోలియో మహమ్మారిని రెండు చుక్కల మందును వేయించి పారద్రోలు దామని సిడబ్ల్యూ సి సభ్యులు సునీతా రఘువీరారెడ్డి మాత్రు మూర్తులకు పిలిపిచ్చారు. ఆదివారం పోలియో దినోత్సవాన్ని పురస్కరించు కుని మండల పరిధిలోని నీలకంఠాపురం గ్రామంలో వుంటున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో ప్రాథమిక వైద్యాధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలియోకార్యక్రమంలో రఘువీరా దంపతులు పాల్గొని ఓ చాన్నారికి తమ స్వహస్తాలతో పోలియో చుక్కల మందును వేసి ప్రారంభించారు. బావితరాల భవిష్యత్తు బాగుండాలంటే ప్రతి ఇంటా తల్లిదండ్రులు నైతిక బాధ్యతతో పురిటి పిల్లల నుండి ఐదు సంవత్స రాల లోపు చిన్నారులందరికీ విధిగా పోలియో చుక్కలను నైతిక భాధ్యతతో వేయించా లని ఆయన పిలుపిచ్చారు. భావితరాల భవిష్యత్తు బాగుండాలంటే ఆస్తులు కూడబెట్టి అప్పుజెప్పడం కాదని వారి ఆయురారోగ్యం కు పునాదులు వేయాలని అందులో భాగంగానే చిన్నా రులందరికీ తప్పనిసరిగా చుక్కల మందు వేయించా లని సూచించారు. ఈ కార్యక్ర మంలో నీలకంఠాపురం ప్రాథమిక వైద్యాధికారులు డాక్టర్ జయవర్ధన్, డాక్టర్ భార్గవి సిబ్బంది పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించిన గోనుగుంట్లకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** సొంత నిధులు వెచ్చిం చి తాము ఎదుర్కొం టున్న తాగునీటి సమస్యను పరిష్క రించిన ధర్మవరం నియోజ కవర్గ మాజీ శాసనస భ్యులు గోనుగుంట్ల సూర్యనారా యణకు ఆకుతోటపల్లి గ్రామస్తు లు కృతజ్ఞతలు తెలిపారు. మండల పరిధిలోని ఆకుతోట పల్లి ప్రజలు తాగునీటి అవసరాలు తీరుస్తున్న మంచినీటి పథకపు విద్యుత్ మోటర్ స్టార్టర్ పెట్టె మరమ్మత్తులకు గురికావ డంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తెచ్చిన ఫలితం లేకుండా పోయిందని, తమ సమస్యను గుర్తిం చి సొంత నిధులు వెచ్చించి నూతన స్టాటర్ ను ఏర్పాటు చేయడంతో త్రాగునీటి సమస్య తీరిందన్నారు. తమ సమస్యను గుర్తిం చి తక్షణమే స్పందించి న మాజీ శాసనస భ్యులు గోనుగుంట్ల సూర్యనారాయణకు ఈ సందర్భంగా గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## మదరస రబ్బానియా వార్షికోత్సవం



**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కాలేజి రోడ్డు జెండామాను వీధిలో ఉన్న మదరస రబ్బానియా నందు ఆదివారం మదరసా వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. మద రసా కార్యదర్శి హాజీ అత్తార్ మహబూబ్ బాషా అధ్యక్షతన ఈ వార్షికోత్సవ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా మౌలానా కలీముల్లా, పాల్గొనగా.. మదరసా అధ్యక్షులు హాజీ జాఫ ర్ సాదిక్, కోశాధికారి అజీం ఖాన్, ఉప కార్య దర్శి అన్వర్ బాషా, సభ్యులు మహమ్మద్, ఉస్తాద్ హాఫీజ్ అహ్మద్ హుస్సేన్, మౌలిమా షాఫియ్ నాజ్, షాఫి యా కౌసర్ తదిత రులు పాల్గొన్నారు. కలీముల్లా మాట్లాడు తూ మదరసాలు మంచికి ,నీతి, నిజా యితీ లకు మారు పేరని, మదరసాలలో ఖుర్ఆన్ పఠనం తో పాటు మంచి నడవ డిక, మంచి అలవాట్లు నేర్పుతారని, ప్రతి ఒక్క విద్యార్థి తప్పక ఆచరించాలని" తెలిపారు. ప్రవక్త హజ్రత్ మహమ్మద్ జీవిత విశేషాలను తెలియచేశారు. మద రసా కార్యదర్శి హాజీ అత్తార్ మహబూబ్ బాషా మాట్లాడుతూ "మన మదరస రబ్బా నియా నందు విద్య అభ్యసించు విద్యార్థు లు ప్రాపంచిక విద్య తోపాటు ధార్మిక విద్య ను కూడా నేర్చుకో వడం చాలా సంతో షకరమైన విషయ మన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఖుర్ఆన్ శ్లోకాలు, నమాజ్ యొక్క ప్రాముఖ్యత, ఉపవాసము వలన కలిగే ప్రయోజనాలు, తదితర విషయాల మీద ఉపన్యాసాలు చేశారు. ముఖ్య అతిథి ద్వారా బహుమతులు అందజేశారు. ప్రతి విద్యార్థికి బట్టలు, విద్యార్థినులకు హిజాబ్ అందజేశారు.

## హిందూపురం ఎంపీ స్థానం అంబికా లక్ష్మీనా రాయణకు ఇవ్వాలి

### బోయ వాల్మీకి సంఘం నాయకులు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ అభివృద్ధికి, బోయ వాల్మీకుల సంక్షే మానికి ఎంతో కృషిచే సిన అంబికా లక్ష్మీనా రాయణ హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించాలని ఆది వారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల వాల్మీకి సేవా దళ్ సమావేశంలో ఉమ్మడి జిల్లా వాల్మీకి సేవాదళ్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బాల చంద్ర కోరారు. హిం దూపురం పార్లమెంటు పరిధిలో సుమారు 350000 మంది పైగా బోయ వాల్మీకులు ఓట ర్లుగా ఉన్నారన్నారు. దేశం పార్టీ ఆవిర్భావం నుండి వాల్మీకి బోయ లు తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తు న్నారన్నారు. వాల్మీ కులు అందించిన సేవ లను గుర్తించి రానున్న పార్లమెంటు ఎన్నికల లో హిందూపురం పార్లమెంట్ తెలు గుదేశం పార్టీ అభ్యర్థిగా అంబికా లక్ష్మీనా రాయణ ప్రకటించాలని వారు ఈ సందర్భంగా కోరారు. వాల్మీకి సేవాదళ్ అధ్యక్షుడిగా, మాజీ అహుడా చైర్మన్ గా, హిందూపురం పార్ల మెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గా అంబికా లక్ష్మీనా రాయణ ఎంతో కృషి చేశారన్నారు. ఆయన చేసిన సేవలను గుర్తిం చి ఆయనకు అవకాశం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట రవి, అనంతయ్య, ప్రకాష్, రామాంజనే యులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు

# రెండు చుక్కలు

### జిల్లా వైద్యాధికారి ఎస్వీ కృష్ణారెడ్డి




**ముదిగుబ్బ, మేజర్ న్యూస్**

అంగవైకల్యం కల్పించి పోలియో సోకకుండా, చిన్నారుల ఆరోగ్యవం తమైన భవిష్యత్తు కోసం ప్రతి తల్లి తండ్రి తమ బాధ్యతగా చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని సత్య సాయి జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ ఎస్వీ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని ముదిగుబ్బ, మలక వేమల ప్రాథమిక ఆరో గ్య కేంద్రాల పరిధిలో ఆదివారం చేపట్టిన పల్స్ పోలియో కార్య క్రమాలను జిల్లా వైద్య శాఖ అధికారి ఎస్ వి కృష్ణారెడ్డి పరిశీలిం చారు. ముదిగుబ్బ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో 5,156 మంది చిన్నారులు, మలకు వేమల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో 1591 మంది 0 నుండి 5 సంవత్సరాల వయ సు కలిగిన చిన్నారు లను గుర్తించడం జరిగిందన్నారు.వంద శాతం చిన్నారులకు పల్స్ పోలియో చుక్క లు వేయడానికి ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. గ్రామాల తోపా టు బస్సు షెల్టర్ ల వద్ద, రైల్వే స్టేషన్ ల వద్ద ప్రత్యేక పల్స్ పోలియోకే యంత్రా లను ఏర్పాటు చేయ డం జరిగిందన్నారు. తాత్కాలిక శిబిరాలలో నివసిస్తున్న సంచార జాతుల వారి పిల్లలను గుర్తించి వారికి పోలి యో చుక్కలు వేయ డం జరిగిందన్నారు. పోలియో సోకిన శాశ్వ త అంగ వైకల్యం సంభ వించే ప్రమాదం ఉందని, ఈ ప్రమాదాన్ని నివారించడానికి తల్లిదండ్రులందరూ ముందస్తు జాగ్రత్త గా తమ బాధ్యతగా భావించి ఐదు సంవ త్సరాలలోపు వయసు కలిగిన చిన్నారులకు తప్పనిసరిగా పోలి యో చుక్కలు వేయిం చాలన్నారు. మలక వేమల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధి లోని కొండగట్టుపల్లి, చెంచుగారిపల్లి, తప్పెటవారిపల్లి, తదితర గ్రామాలలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కేంద్రాలను జిల్లా వైద్య శాఖ అధికారి కృష్ణారెడ్డి, ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి విక్రం రెడ్డి, డిప్యూటీ జిల్లా వైద్య శాఖ అధికారి సేల్వి యా, జిల్లా క్షయ, కుష్టు నివారణ అధికా రి డాక్టర్ తిప్పయ్య పరిశీలించారు. ముది గుబ్బ బస్సు షెల్టర్ వద్ద ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కేంద్రా న్ని గ్రామ సచివాల యాల కార్యదర్శి భాస్కర్, వైస్ ఎంపీపీ వెంకటేశ్వర రెడ్డి, ఎంపీటీసీ రామకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముది గుబ్బ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యా ధికారి రాజేంద్ర, డాక్టర్ శ్వేత, మలక వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి నాగేంద్ర నాయక్, డాక్టర్ లక్ష్మి, ఎంపీహెచ్వో వేణు గోపాల్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి

- వైసిపి ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి
- రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
- గాండ్లపెంటలో నూతన వైసిపి కార్యాలయం ప్రారంభం



**గాండ్లపెంట, మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలో ప్రతి మహిళ అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి ఎస్ మక్బుల్ అహ్మద్, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మ హాజర య్యారు. మహిళలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, వైసీపీ ప్రభుత్వ హయాంలో మహిళలకు సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటిలో మహిళలు పురు షులతో సమానంగా చెందాలని వ్యాపారంలో రాణించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాలుగు సంవత్స రాలుగా వైయస్సార్ ఆసరా కింద రూ 18,500 నేరుగా వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుం దన్నారు. గాండ్లపెంట మండలంలో రూ.1.99 కోట్ల రూపాయల నగదును మహిళల ఖాతాల్లో జంప్ చేయ డం జరుగుతోం దన్నారు. ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నిలబెట్టుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని మరోసారి వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మంత్రి తెలిపారు. చంద్రబాబు నాయుడు హామీలను నమ్మ వద్దని, చంద్రబాబు పచ్చి మోసగాడు అంటూ ఆరోపించారు. అనంతరం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మండల పార్టీ కార్యాలయాన్ని మంత్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు వజ్ర భాస్కర్ రెడ్డి, సాదత్ అలీ ఖాన్, పరికి సాదిక్, ఎస్ఎండి ఇస్మాయిల్ మండల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, మాజీ కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఫయాజ్, ఎంపీపీ తాతం జగన్మోహన్, జక్కల లక్ష్మి నరసింహ గౌడ్, ఆర్ బి కె చైర్మన్ శంకర్ నాయుడు, సర్పంచ్ రహంతుల్లా, ఎంపీటీసీ ఇక్బాల్, వైస్ ఎంపీపీలు గంగోజమ్మ, భారతి ప్రతాపరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు రవీంద్ర నాయక్ తో పాటు మండల వ్యాప్తంగా ఉన్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్టీ శ్రేణుల మనో భావాలకు అనుగుణంగా న్యాయం చేయని పక్షంలో పార్టీకి బై బై చెబుతాం

### పార్టీ అనుబంధ జిల్లా రథసారథులు



**మడకశిర మేజర్ న్యూస్ :** ఆనాదికాలంగా టిడిపి పార్టీ అభ్యున్నతికి పాటు పడుతు వస్తున్న పార్టీ కుటుంబ సభ్యుల మనోభావాలను దెబ్బతీస్తూ పార్టీకి వ్యతిరే కంగా పని చేస్తూ వస్తున్న వ్యక్తులకు అభ్యర్థిత్వాన్ని అధిష్టానం కేటాయించిన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పార్టీ అనుబంధ సంఘాల జిల్లా రథసారతులు నిరసనగలం విప్పి అభ్యర్థిని మార్పు చేయని పక్షంలో పార్టీకి బై బై చెపుతామని హెచ్చరించారు . ఆదివారం పట్టణంలోని బాలాజీ నగర్ లో ఉంటున్న పార్టీ కార్యాలయంలో పార్టీ అనుబంధ సంఘాల జిల్లా రథసారతులు అధిష్టాన నిర్ణయాన్ని తూర్పార పెట్టారు. మా మనోబావాలకు అనుగుణంగా న్యాయం చేయలేని పక్షంలో పార్టీ పదవులకు, పార్టీకి రాజీనామా చేస్తామని వారు ఈ సందర్బంగా పేర్కొన్నారు . పెనుగొండలో పార్టీ పదవుల కోసం ఎన్నికలు నిర్వహించిన పుడు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి వర్గానికి చెందిన వ్యక్తులకే అన్ని పార్టీ పదవులు లభించినప్పటికీ కూడా పార్టీ అధిష్టానం ఎందుకు మూడు పార్టీలతో పొత్తు ఉన్న మాజీ ఎమ్మెల్యే వైపు మొగ్గు చూపారని వారు అధిష్టానాన్ని గుర్తు చేసారు.నైతిక విలువలకు, క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన పార్టీ నేడు ఆనియమ నిబందలకే నిల్లు వదిలిందని ఆరోపించా రు. ముఖ్యంగా ప్రజాభిప్రాయం కలిగిన వ్యక్తికి గతంలో అభ్యర్థిగా ఎంపిక చేస్తూ ఆదర్శంగా నిలిచిన పార్టీ నేడు తిలోదకాలు ఇచ్చేశా రని పేర్కొన్నారు. ఇదిలా వుండగా పాలక పార్టీ అరాచకాలను ప్రశ్నించాల్సిన నైతిక బాధ్యత గల ప్రతిపక్ష నేత మాజీ ఎమ్మెల్యే ఈరన్న ప్రశ్నించాల్సింది పోయి తద్విరుద్ధంగా పాలక, ప్రతి పక్ష కాంగ్రెస్ శ్రేణులలో మిలాకత్ అయినటువంటి వ్యక్తి తనయుడు సునిల్ కుమార్ కు అభ్యర్థిత్వం కట్ట పెట్టడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు.

పార్టీ ద్రోహులకు నాటి పార్టీ సిద్ధాంతాలను తుంగలోకి తొక్కి అభ్యర్థిత్యం కట్టబెట్టి పార్టీ సంఘాల అధిఖ బలోపేతం వున్న పార్టీ కుటుంబ సభ్యులకు ఎలాంటి సందేశాన్ని ఇవ్వగలుగుతారు,ఏ విధంగా న్యాయం చేయగలుగుతారని ప్రశ్నల వర్షం కురిపించా రని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్ ' జిల్లా మైనార్టీ సంఘం అధ్యక్షుడు భక్తర్, జిల్లా నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు రామాంజనే యులు , జిల్లా వీరశైవ అధ్యక్షులు కన్వీనర్ దుర్గేష్, జిల్లా కురువ సాధికార సమితి కన్వీనర్ గోవిందప్ప, టిఎన్టియుసి జిల్లా ఉపాధ్యక్షులు నరసింహమూ ర్తి తదితరులు ప్రశ్నల వర్షం కురిపించారు. ఇకనైన న్యాయం చేయకపోతే పార్టీ పదవులకు రాజీనామా చేస్తామని హెచ్చరించారు.

# రాప్తాడు జన ప్రభంజనాన్ని చూపిద్దాం

**-అన్ని మండలాల నుంచి కార్యకర్తలు, ప్రజలు తరలిరండి**
**-మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపు**



**చెన్నేకొత్తపల్లి,మేజర్ న్యూస్:** పెనుగొండ సమీపంలోని కియా కార్ల పరిశ్రమ వద్ద జరుగుతున్న రా కదలిరా సభలో రాప్తాడు జన ప్రభంజనాన్ని చూపిద్దామని మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపునిచ్చారు. అన్ని మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. చెన్నేకొత్తపల్లి పార్టీ కార్యాలయంలో ఆమె నాయకులు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ చంద్రబాబు వయసును సైతం పక్కనపెట్టి రాష్ట్రం కోసం అన్ని ప్రాంతాల్లో పర్యటిస్తున్నారని ఇందులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండకు సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు వస్తారని అన్నారు. ఈ సభను విజయవంతం చేయడం మన బాధ్యత అన్నారు. ఇప్పటికే ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాల్లో లోకేష్ పాదయాత్రకు అనూహ్య స్పందన వచ్చిందని దానికి మించిన విధంగా రా కదలిరా సభను విజయవంతం చేద్దామని ఆమె నాయకులతో అన్నారు. చెన్నే కొత్తపల్లి కి అందరూ చేరుకోవాలని అక్కడే ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులకు భోజన సౌకర్యం కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు.

**వైసీపీ, బీజేపీల నుంచి టిడిపిలోకి భారీగా చేరికలు**

రాప్తాడు నియోజకవర్గంలో మరోసారి వైసీపీకి షాక్ తగిలింది. ఆ పార్టీ నుంచి నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. రామగిరి మండలం కుంటిమద్ది పంచాయతీ పరిధిలోని శేషంపల్లి గ్రామానికి చెందిన వైకాపా నాయకులు చిదిగొండ్ల శివయ్య, చిత్ర గోపాల్, బన్నేల ప్రసాద్, చిదిగొండ్ల అనిల్ తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. చెన్నేకొత్తపల్లి మండల బీజేపీ మాజీ కన్వీనర్ జీలకర్ర కార్తీక్ తదితరులు కూడా తెలుగుదేశం పార్టీలో చేరారు వీరందరికీ మాజీ మంత్రి పరిటాల సునీత కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మరోవైపు పార్టీలోకి చేరిన నాయకులు మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే అది ఒక పరిటాల సునీతతోనే సాధ్యమని అందుకే తాము పార్టీలోకి చేరినట్లు వివరించారు.

# కురుబలంతా సవితమ్మకే మద్దతు

**- రాజహంస శ్రీనివాసులు**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గంలోని కియా కార్ల పరిశ్రమ దగ్గర పెట్రోల్ బంకలో జిల్లా కురుబ సంఘం నాయకులు రాజహంస శ్రీనివాసులు మాట్లాడుతూ పెనుకొండకు మాజీ మంత్రి ఎస్ రామచంద్ర రెడ్డి కూతురు అయిన సవితమ్మకు టికెట్ ఇచ్చినందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు, యువ నాయకులు లోకేష్ బాబుకు మా జిల్లా కురుబ సంఘం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూన్నామన్నారు. అలాగే సవితమ్మకి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సవితమ్మ కురుబలు సభలు నిర్వహించి తన సొంత ఖర్చులతో సేవా కార్యక్రమాలు ఎన్నో చేశారు. అనంతపురంలో జరిగిన సభలు లో ఎన్నో ప్రోగ్రామ్స్ కు అన్నదానం చేసినారు. అనంతపురంలో గుడికట్ల సంబరాలు అయితే నేమి మరెన్నో సభలకు సాయం చేసి కనకదాస విగ్రహాలను బహుకరించి ఇలా చెప్పుకుంటూ పోతే పెనుగొండ నియోజకవర్గంలో కురుబలకు కనకదాస్ విగ్రహాలు పెట్టుటకు తన వంతు సాయం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కురువ సంఘం నాయకులు, పెనుగొండ నియోజకవర్గ కురుబ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

**- మున్సిపల్ కమిషనర్ రామ్కుమార్,**
**డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వో సెల్వి సాల్మన్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలియో చుక్కల నిర్వహణ కార్యక్రమం మొదటి రోజు ఆదివారం సజావుగా జరుగుతూ విజయవంతం కావడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ రామ్కుమార్, డిప్యూటీ డి ఎం హెచ్ వో సెల్వియా సాల్మాన్, రూరల్ ఇన్చార్జ్ డాక్టర్ పుష్పలత పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో 61 పల్స్ పోలియోకేంద్రాలు, రూరల్ పరిధిలో 49 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టణంలో రైల్వేటేషన్, ఆర్టీసీ బస్టాండ్ వివిధ కళ్యాణ మండపాలు, ముఖ్యమైన కూడలిలలో ఈ పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పట్టణంలో 0-5 సంవత్సరాల ఉన్న పిల్లలు 16,800 మందికి గాను 16,453 మందికి పోలియో చుక్కలు వేయడం జరిగిందని, అదేవిధంగా రూరల్ పరిధిలో 4,436 మందికి గాను 4,348 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు. పట్టణంలో 97 శాతము నమోదు కాగా, రూరల్ పరిధిలో 98 శాతము నమోదు జరిగిందని తెలిపారు. మిగిలిపోయిన చిన్నారులకు మంగళవారం, బుధవారం రోజులలో పోలియో చుక్కల సిబ్బంది ఇంటింటికి వెళ్లి అనుకున్న టార్గెట్ ను పూర్తి చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ పోలియో చుక్కల కార్యక్రమానికి విజయవంతం కావడానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయ సహకారాలు అందించిన అధికారులకు, స్వచ్ఛంద సేవా సంస్థలకు, సిబ్బందికి వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించే విధంగా చర్యలు చేపట్టాలి

**- ఆర్డిఓ, నియోజకవర్గ ఎన్నికల అధికారి వెంకట శివరామిరెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ప్రతి పోలింగ్ బూతులలో తగిన చర్యలు చేపట్టాలని ఆర్డిఓ, నియోజకవర్గ ఎన్నికల అధికారి వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులతో ఎన్నికల విషయంపై వారు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల దృష్ట్యా రాజకీయ పార్టీ నాయకులందరూ కూడా తమ తమ సహాయ సహకారాలను అందిస్తూ ఓటు హక్కు వినియోగించే విధంగా అందరికీ అవగాహన కల్పించాలని తెలిపారు. బిఎల్వోల, సూపర్వైజర్ ద్వారా ఇప్పటికే పారదర్శకతో కూడిన ఓటు జాబితాను తయారు చేయడం జరిగిందని తెలిపారు. తదుపరి రేషనైజేషన్ గూర్చి వివరిస్తూ స్కూల్ బిల్డింగులు మార్చేవి, స్కూల్ నేమ్స్ మార్చేవి, ప్రతి పోలింగ్ బూత్ లో 1500 మంది ఓటర్లు ఉన్న ఎడల వాటిని మరొక పోలింగ్ బూతుగా మార్చడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం ఏర్పాటైన పోలింగ్ బూత్ కేంద్రాలు శిథిల అవస్థగా ఉన్న యెడల, మరొక బిల్డింగుకు మార్పులు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో తాడిమర్రి మండలం పెద్దకోట, ముదుగుబ్బ మండలం రామస్వామి తండా ,బత్తలపల్లి మండలం అనంతసాగరం, ధర్మవరం మండలంలోని తుంపర్తి గ్రామాలను లొకేషన్ మార్పులుగా గుర్తించామనీ తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఐదు పోలింగ్ బూతులు యొక్క పేర్లను కూడా మార్చడం జరిగిందని తెలిపారు. అనంతరం నియోజకవర్గంలోని పోలింగ్ బూత్ కేంద్రాలపై పలు సమస్యలను రాజకీయ పార్టీ ప్రతినిధులు ఆర్డీవో దృష్టికి తీసుకొని వచ్చారు. స్పందించిన ఆర్డీవో సమస్యలని తప్పక విధిగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ, టిడిపి, బిజెపి, కాంగ్రెస్, జనసేన పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పోలియో రహిత, ఆంధ్రప్రదేశ్ సీఎం లక్ష్యం

**- రాష్ట్ర మంత్రి ఉషాశ్రీచరణ్**



**రొద్దం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో భాగంగా ఆదివారం రొద్దం మండల పరిధిలోని సానిపల్లి గ్రామంలో గల అంగన్ వాడీ కేంద్రంలో పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమంను రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీచరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోలియో రహిత ఆంధ్రప్రదేశ్‌గా, ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ గా చేయడమే మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యం అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అంగన్వాడీ, ఆశ సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లలకు పోలియో చుక్కలు వేయించండి





**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ మండలం రాంపురం పంచాయతీ కొండంపల్లిలో వైఎస్ఆర్సిపి నాయకులు గోపాల్ రెడ్డి పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆదివారం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పోలియో చుక్కల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని పిల్లలను పోలియో వ్యాధి బారిన పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత పిల్లల తల్లి తండ్రులదేనన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మాజీ సర్పంచ్ అంజనాయక్, కోండంపల్లి సచివాలయ కన్వీనర్ ఆదినారాయణ, స్టోర్ డీలర్ బయప రెడ్డి, స్కూల్ చైర్మన్ వెంకట్ రెడ్డి, నాగిరెడ్డి, తులసి ప్రసాద్, రమేష్ నాయుడు, అంజనాయక్, పెద్ద నారాయణప్ప, పాల వెంకట రెడ్డి, మోహన్ రెడ్డి, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ పోలియో చుక్కల కార్యక్రమంలో విలేజ్ అనిమేటర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొని ప్రజల్లో అవగాహన కల్పిస్తూ విజయవంతం చేశారు.

**దుద్దేబండ పంచాయతీలో :** దుద్దేబండ పంచాయతీలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని సింగిల్ విండో అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. నిండు జీవితానికి రెండు చుక్కలు కచ్చితంగా కావాలన్నారు. ఈ పోలియో కార్యక్రమం గురించి ప్రజల్లో అవగాహన కల్పిస్తూ విజయవంతం చేసిన విలేజ్ అనిమేటర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, వాలంటీర్లుకు ఇశ్లాపురం సింగిల్ విండో అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## అరోమా ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం



**గోరంట్ల, మేజర్ న్యూస్** : గోరంట్ల మండల కేంద్రంలో ఉన్న అరోమా వైద్యశాలలో ఉచిత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని డాక్టర్ బొగ్గు సురేష్, డాక్టర్ ప్రభు రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయుర్వేద వైద్యం ద్వారా, మోకాళ్ళ నొప్పులు, కీళ్ల నొప్పులు, నడుము నొప్పులకు వైద్య సేవలు, మొలలు, లూటీ ఫిస్టులా ఆయాసము, ఆస్తమా, దగ్గు, అలర్జీ, షుగర్, బిపి ఆర్థరైటిష్ మొదలకు వ్యాధులకు ఆయుర్వేద వైద్యం అందించారు. అంతేకాక ఉచిత కంటి పరీక్షలు ఆపరేషన్లు, నిర్వహించారు. ఈ శిబిరాన్ని చరిత్ర పరిశోధకులు రచయిత మైనా స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ గ్రహీత డాక్టర్ బొగ్గు సురేష్ మాట్లాడుతూ ఆది నుండి నేటి ఆధునిక యుగం వరకు ఆయుర్వేద వైద్యానికి ఎంతో ప్రాధాన్యత ఉందని, కరోనా మహమ్మారిని తరిమి వేయడానికి ఈ ఆయుర్వేద వైద్యం ప్రధాన పాత్ర పోషించిందని,తెలిపారు. పుట్టపర్తి అల్ట్రా విజన్ కంటి ఆసుపత్రి ద్వారా ఎంతోమంది ప్రజలకు ఉచిత కంటి ఆపరేషన్లు పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ మధుకర్, కోనేటి వెంకటరమణ, దేవరాజు, లిఖిత, పుష్ప, గీత, తదితరులు పాల్గొన్నారు.

## పోలియో మహమ్మారిని తరిమికొట్టండి

**- పెనుకొండ తెలుగుదేశం, జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ**



**రొద్దం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా 0-5 సంవత్సరాల పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయిం చండని పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పేర్కొన్నారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయిద్దాం, రాష్ట్రంలో పోలియో మహమ్మారిని తరిమికొడదామన్నారు. చిన్నారుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దామన్నారు. పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండల బూచర్ల, కొగిర గ్రామంలో చిన్నారులకు పోలీయో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, అంగన్వాడి, ఆశ సిబ్బంది పాల్గొన్నారు.



## పల్స్ పోలియో విజయవంతం

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్య క్రమం 97 శాతం విజ యవంతంగా చిన్నా రులకు పల్స్ పోలియో చుక్కలు వేసినట్లు ప్రభుత్వ వైద్యాధికారి భాను ప్రకాష్ నాయక్ తెలిపారు. మండలం లో 4, 854 మంది చిన్నారుల లక్ష్యంగా,4710 నుండి 5 సంవ త్సరంలోపు వారికి పోలియో చుక్కలు వేసినట్లు ఆయన తెలి పారు. మిగిలిన వారికి వైద్య సిబ్బంది , ఆశా లు పోలియో చుక్కలు వేస్తారని ఆయన తెలి పారు. ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది, ఆశాలు, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు



**అగళి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నరసాంభూది గ్రామ సమీపాన ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో శివకుమార్ (42) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఏఎస్ఐ శ్రీరాములు తెలిపారు. కర్ణాటక రాష్ట్రం మధుగిరి తాలూకా,దొడ్డేరి హెబలి, తిమ్మాలాపురం గ్రామానికి చెందిన శివకుమార్, శివన్న, సిద్ధరాజులు ఒకే బైకుపై ముగ్గురు కలిసి మధుడి గ్రామానికి పోయి తిరిగి వస్తుండగా అతివేగంగా బైకు నడపడంతో నరసాంబుధి గ్రామం మలుపు వద్ద బైకును అదుపు చేయలేక రాళ్లకు గుద్దుకుని కింద పడ్డారు. ఈ ప్రమాదంలో శివకుమార్ కు తలకు బలమైన గాయాలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మిగతా ఇద్దరూ శివన్న, సిద్ధరాజులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. శివన్న బైకును తోలుతుండగా శివకుమార్ సిద్ధరాజులు వెనుక కూర్చున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని శివకుమార్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య సౌమ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ శ్రీరాములు తెలిపారు. మృతునికి ఒక కుమారుడు, ఒక కూతురు కలదు.

## పోలియో చుక్కలు వేయించి పోలియో మహమ్మారిని తరిమికొడదాం



**అగళి మేజర్ న్యూస్:** పిల్లలకు పోలియో చుక్కలు వేయించి పోలియో వ్యాధిని నివారిద్దామని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని పి.బ్యాడిగెర గ్రామంలో సచివాలయం కేంద్రం వద్ద పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0–5 ఏళ్ళ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి పోలియో వ్యాధి బారిన పడకుండా చూడాలని అన్నారు. డాక్టర్ శివానంద మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఐదేళ్లలోపు చిన్నారులు 3481 మంది ఉన్నారని, ఈ ఆదివారము అంగనవాడి సెంటరు, పాఠశాలలు, సచివాలయము, అగళి బస్టాండ్ తదితర మొత్తం 46 బూతులలో మండల వ్యాప్తంగా 3412 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు డాక్టర్ శివానంద తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివానంద గాయత్రి, సూపర్వైజర్లు నర్సారెడ్డి, జయమ్మ పిహెచ్ఎన్ లక్ష్మీదేవి, ఆశ వర్కర్లు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

### చిలమత్తూరు మండల వ్యాప్తంగా 93శాతం పల్స్ పోలియో నమోదు



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం పెట్టిన నిండు జీవితానికి రెండు చుక్కలు అంటూ పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేసి మార్చి మూడవ తేదీన ఆదివారం పోలియో కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా చిలమత్తూరు మండలం వైద్య సిబ్బంది కూడా మండల వ్యాప్తంగా 9రూట్లలో 84బూతులలో దాదాపు 6120 మందికి గాను 5994 మంది పిల్లలకు పోలియో చుక్కల వేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యులు, సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు (మేల్) ఏఎన్ఎంలు, ఎం యల్ హెచ్ పి లు, ఆశాలు, అంగన్వాడీలు, వాలంటరీలు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## భారీగా కర్ణాటక మద్యం పట్టివేత

**చిలమత్తూరు. మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం నియోజకవర్గం చిలమత్తూరు మండలం శెట్టిపల్లి సమీపంలో భారీగా కర్ణాటక మద్యం స్పెషల్ పార్టీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అందులో 9కేసుల కర్ణాటక మద్యం ఉన్నట్లుగా తెలుస్తోంది. ఒక కారును కూడా సీజ్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. నిందితుడు శెట్టిపల్లికి చెందిన గంగాధర్ గా పోలీసులు గుర్తించారు. అతను స్థానికంగా కూడా మద్యం విక్రస్తున్నట్లుగా కూడా సమాచారం కొత్తచెరువుకు మద్యం తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లుగా తెలిసింది.



### లేపాక్షి లో మహాశివరాత్రి బ్రహ్మరథోత్సవాల ను

# అద్భుతంగా నిర్వహిస్తాం

**- భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లను చేశాం**

**- లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్**



**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లేపాక్షి గ్రామంలో వెలసిన శ్రీ దుర్గా వీరభద్రేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం నాడు లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్, కమిటీ సభ్యులు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ రమా నందన్ మాట్లాడుతూ మహా శివరాత్రి ఉత్సవాలు మునపటి కన్నా అద్భుతంగా నిర్వహిస్తామని, నలుమూలల నుండి విచ్చేయుచున్న భక్తాదులకు, ప్రజలకు శ్రీ దుర్గా వీరభద్రేశ్వర స్వామి వారి దర్శించుకొనడానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దాదాపు 200 మంది వాలంటీర్లను ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా జిల్లా ఎస్పీ ,డిఎస్పి, సీఐ, స్థానిక ఎస్సై అందరినీ ఈ ఉత్సవాలకు భద్రతలను ఇవ్వమని కోరమని సోమవారం నాడు వారు దేవాలయాన్ని సందర్శించి ఇక్కడి భక్తులకు ఎటువంటి భద్రతను కల్పించాలో పర్యవేక్షిస్తారని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా రథోత్సవానికి దేశంలోని అనేక రాష్ట్రాల నుండి విచ్చేయుచున్న భక్తాదులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా నీటి వసతుల, అన్న ప్రసాద సదుపాయాలు అన్ని పగడ్బందీగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదేవిధంగా వృద్ధులకు, అంగవికులాంగులకు తూర్పు ముఖ ద్వారం నుండి దర్శనానికి ఏర్పాట్లు చేసాము అన్నారు. శివరాత్రి మహెూత్సవాల్లో భాగంగా ఆలయ అర్చకులు లక్ష్మీ నరసింహ శర్మ, శ్రీనివాస్ కుమార్ అదేవిధంగా ఆగమికులు సునీల్ శర్మ ఆధ్వర్యంలో 7వ తారీఖు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు మహాగణపతి సుదర్శన హెూమము, స్వామి వారి గ్రామోత్సవము, ధ్వజారోహణము అంకురార్పణం,8 వ తారీకు నాడు ఉదయం 8 గంటల నుండి అభిషేకములు, దీపోత్సవం, రుద్రహెూమము, శ్రీ స్వామివారి కల్యాణోత్సవం వృషభ వాహనోత్సవము నాలుగు యామ పూజలు అత్యంత వైభవంగా జరుగును,సాయంత్రం లేపాక్షి బస్ స్టాప్ ఆవరణంలో సాంస్కృతిక సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహిస్తామని, అందులో భాగంగా గణపతి పూజతో మొదలు పెట్టి జబర్దస్త్ ఆర్టిస్టులతో, సినీ గాయకు లతో, ఢీ షో డాన్సర్లతో అనేక అద్భుతమైన కార్యక్రమాలను నిర్వహి స్తామని, 9వ తారీకు నాడు కేరళ సాంస్కృతి సాంప్రదాయాలతో డోలు వాయిద్యాలు నృత్య ప్రదక్షిణలు ఏర్పాటు చేశామన్నారు. 9వ తారీఖు నాడు అభిషేక అర్చనలు, రథసంరోక్షణ, దవనోత్సవం, మధ్యాహ్నం ఒంటిగంటకు శ్రీ స్వామివారి బ్రహ్మరథోత్సవం నిర్వహించబడునున్నారు. మధ్యాహ్నం 12 గంటలకి భక్తులు ప్రజాప్రతినిధులు ప్రజలు దేవాలయంలో జరుకావాలని వారు పిలుపునిచ్చారు అక్కడినుండి 12 గంటల 30 నిమిషాలకు అశేష జన సందోహంతో ఉత్సవ విగ్రహాలను తీసుకువెళ్లి రథోత్సవం మొదలు చేస్తామన్నారు.

అదేవిధంగా 10వ తారీఖు నాడు ముత్యాల పల్లకి కార్యక్రమం లో కీలు గుర్రాల నృత్యాలు రాత్రంతా తెల్లవారుజాము 5 గంటల వరకు నిర్వహించబడును అన్నారు.ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను ఘనవిజయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమ నిర్వహణకు ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు అందరూ సహకరించి ఘనవిజయం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా స్వచ్ఛందంగా భక్తిశ్రద్ధలతో దేవుని సేవను చేస్తామని ముందుకు వచ్చిన వారిని కూడా వాలంటరీ గా సేవలలో పాల్గొనుటకు అనుమతిస్తామన్నారు. దేవాలయ చిహ్నంతో వాలంటీర్లకు ప్రత్యేక డ్రెస్ కోడ్, గుర్తింపు కార్డులను ఏర్పాటు చేశామన్నారు. మహాశివరాత్రి ఉత్సవాలలో సేవా కార్యక్రమంలో పాల్గొన్న అన్ని శాఖల అధికారులను ,వాలంటీర్లను ఘనంగా సన్మానించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ,పురావస్తు శాఖ రాము,ఆలయ కమిటీ సభ్యులు నాగరాజు,నాయకులు మదన్మోహన్, శివ,దేవాదాయ శాఖ అసిస్టెంట్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఆరో తరగతి ప్రవేశం కొరకు నోటిఫికేషన్



**చెన్నై కొత్తపల్లి (మేజర్ న్యూస్) :** ఆదర్శ పాఠశాలలో 2024- 2025 సంవత్సరమునకు గాను ఆరో తరగతి ప్రవేశం కొరకు విద్యాశాఖ కమిషనర్ 01-03- 2024 తేదీన నోటిఫికేషన్ విడుదల చేశారు. కావున ఐదో తరగతి పూర్తి చేయబోయే విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని చెన్నై కొత్తపల్లి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ వి. స్వర్ణలత తెలిపారు. ఆన్లైన్ అప్లికేషన్ 3-3-2024 నుండి ప్రారంభం కానుంది. చివరి తేదీ 31- 3- 2024.పరీక్ష జరుగు తేది 21- 4-2024 ఆదర్శ పాఠశాల ఆమె తెలిపారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

**- సర్పంచ్ ఆదినారాయణ**



**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా లేపాక్షి సర్పంచ్ ఆదినారాయణ చిన్న పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. పుట్టిన పసి పిల్లలు నుంచి 5 సంవత్సరాలు పిల్లలకు ప్రతి ఒక్కరికీ పోలియో చుక్కలు వేపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఏఎన్ఎం లు, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 12వ పిఆర్సి ఫిట్మెంట్ వెంటనే ప్రకటించాలి

### రాష్ట్ర ఆర్థిక మంత్రికి వైఎస్ఆర్ టిఎఫ్ నాయకులు విజ్ఞప్తి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని ఆదివారం బేతంచెర్ల లోన ఆయన క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి కె. ఓబుళపతి , ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ కె. అస్రఫ్ అలీ తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువా కప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఉద్యోగ, ఉపాధ్యాయులు కు 12 వ పిఆర్సీ ఫిట్మెంట్ ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. కరువు భత్యం బకాయిలు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. లీవ్ ఎన్ క్యాష్ మెంట్ బిల్లు లను, పిఎఫ్ లోన్స్ అమౌంట్ లను విడుదల చేయాలని కోరారు.

## కల్లూరులో దొండమ్మ దేవాలయం కలశ స్థాపన



**లేపాక్షి మేజర్ న్యూస్ :** సద్గురు శ్రీ యోగి నారాయణ సేవా సమితి హిందూపురం వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని కల్లూరు దొండమ్మ దేవాలయం వద్ద కలసస్థాపన ఆదివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. సకల దేవతా స్వరూపమైనటువంటి గోమాత పూజ శ్రీ క్షేత్రం కైవారం తాత గారికి అభిషేకములు గురుపూజ నగర సంకీర్తన, రథోత్సవము , దండెమ్మ దేవస్థానమునకు పంచ లోకాలతో కూడిన కలశము ఎస్సార్ మహేష్ కుమార్ ఇవ్వడం జరిగింది . గోమాతను ఊరేగిస్తూ నగర సంకీర్తనలు చేసుకుంటూ గ్రామం తిరగడం జరిగింది ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సుమారు 15 గ్రామాల భజన బృందాల మరియు కల్లూరు గ్రామ పెద్దలు భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని నగరం సంకేతం చేయడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో సద్గురు యోగి నారాయణ సేవా సమితి ప్రెసిడెంట్ డాక్టర్ రవి శంకర్ ,ఎస్సార్ మహేష్ కుమార్, నాగరాజు, నరేష్ , నారాయణప్ప ,రాము, సురన్న స్వామి,రాజప్ప స్వామి గంగాధరప్ప స్వామి గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ నరసింహప్ప,రాము నరసింహప్ప పూజారి నరసింహప్ప ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం



**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో గల అన్ని గ్రామములో ఆదివారం నాడు జాతీయ పల్స్ పోలియో కార్యక్రమము జరిగినది. మండలం వ్యాప్తంగా 45 పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసినారు. అదేవిధంగా బస్టాండ్ నందు ట్రాన్సిట్ పాయింట్ , ఒక మొబైల్ టీమ్ ను వైద్యాధికారులు డాక్టర్ వెంకట చిరంజీవి, డాక్టర్ రాజ్ కుమార్ ఏర్పాటు చేసినారు. మండల వ్యాప్తంగా 0–5 సంవత్సరాల లోపు పిల్లలు 5118 మంది ఉండగా, ఆదివారం నాడు 5017 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసి, 98% పూర్తి చేసినారు. మిగిలిన వారికి సోమవారం, మంగళవారం ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలను వేసి మండలంలో 100 శాతము పూర్తి చేస్తామని తెలియచేసారు. వివిధ కేంద్రాలలో ప్రజాప్రతినిధులు పోలీస్ శాఖ వారు తదితర అధికారులు పోలియో చుక్కలను వేయడం జరిగింది.ఈ కార్యక్రమము లో సర్పంచ్ ఆదినారాయణ, వైస్ ఎంపీపీ అంజన్ రెడ్డి,ఎస్సై గోపి, లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్,ప్రముఖులు, అధికారులు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

### చంద్రబాబుతోనే

# అభివృద్ధి సాధ్యం

-టిడిపి ప్రభుత్వంలోనే మన రాష్ట్రానికి పారిశ్రమలు వచ్చాయి
-జగన్ వచ్చాక ఉన్న పరిశ్రమలు కూడా జె టాక్స్ కట్టలేక పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయి



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** సోమవారం మధ్యాహ్నం 3గంటలకు 'రా కదలిరా' సభను విజయవంతం చేయండి అని పెనుకొండ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సవితమ్మ అన్నారు. ఆదివారం బహిరంగ సభ ఏర్పాట్లను జిల్లా అధ్యక్షుడు బి కే పార్థసారథి మాజీ మంత్రులు పరిటాల సునీత, పల్లె రఘునాథ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో శరవేగంగా వలసలు నివారణ కోసం గొల్లపల్లి రిజర్వాయర్, కియా కార్ల పరిశ్రమ దాని అనుబంధ పరిశ్రమలు ఏర్పాటుతో వేలల్లో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభించిన ఘనత టిడిపి దేనన్నారు. పరిటాల సునీత మాట్లాడుతూ హిందూపురం పార్లమెంటు పరిధిలో రా కదలిరా బహిరంగ బహిరంగ ముగింపు సభ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. బహిరంగ సభ చుట్టూ ఎక్కడ చూసినా టిడిపి హయాంలో చేసిన అభివృద్ధి కనిపిస్తుందని అన్నారు. త్వరత గతిన గొల్లపల్లి రిజర్వాయర్, అలాగే కియా కార్ల పరిశ్రమ చంద్రబాబు చలువేనని అన్నారు. కియా కార్ల పరిశ్రమ రావడంతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు అధికంగా వచ్చాయన్నారు. సోమవారం జరిగే రా కదలిరా బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆమె కోరారు. అనంతరం సవితమ్మ మాట్లాడుతూ అపర భగీరథుడు చంద్రబాబు నాయుడు అని కరువు జిల్లా అయిన అనంతపురంని సశ్య శ్యామలం చేయాలన్న ఉద్దేశంతో గొల్లపల్లి రిజర్వాయర్ ఏర్పాటు చేశారు. రాష్ట్ర విభజన తరువాత అప్పుల లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఆయన కరువు జిల్లా అనంతపురం ని ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. ఒక్క అవకాశం అని చెప్పి జగన్మోహన్ రెడ్డి అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేశారని అన్నారు. అధికార పార్టీకి అభ్యర్థులు కరవై పెనుకొండ నియోజకవర్గం వలస పక్షులను ఎంపిక చేస్తున్నారన్నారు. ఓ వలస పక్షి శంకర నారాయణ దోచుకుని అనంతపురం వెళ్లారని, మరో వలస పక్షి మంత్రి ఉషశ్రీ చరణ్ కళ్యాణ్ దుర్గంలో తరిమితే పెనుకొండ వైపు వచ్చారని ఎద్దేవా చేశారు. నేను లోకల్ అభ్యర్థిని స్థానికంగా అందుబాటులో ఉంటానని, మా తండ్రి రామచంద్ర రెడ్డి టిడిపి పాలనలో మంత్రిగా పనిచేశారని, వలస పక్షులను తరిమికొట్టాలని ఆమె పిలుపునిచ్చారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# వైయస్సార్ ఆసరా కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పెద్దిరెడ్డి



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మల్లెపల్లి మిట్ట వద్ద ఆదివారం నిర్వహించిన వైయస్సార్ ఆసరా కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర మహిళలకు ఇచ్చిన హామీ మేరకు వైయ స్సార్ ఆసరా ద్వారా నాలుగు విడతలలో రాష్ట్రవ్యాప్తంగా 255 వేల కోట్ల పైచిలుకు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి కే దక్కిందన్నారు. అంతేకాకుం డా జిల్లా వ్యాప్తంగా 2లక్షల 30 వేల 927 సభ్యులకు 721 కోట్ల 63 లక్షలు, మండల వ్యాప్తంగా 673 సంఘాలకు 17 కోట్ల 21 లక్షలు, అదే ఈ నాలుగో విడత 4 కోట్ల 29 లక్షల రూపాయలు చెక్కును అందించడం జరిగిందన్నారు. ము ఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2014లో పాదయాత్రలు ఇచ్చిన హామీలన్నీ ప్రజలకి నవరత్నాల పథకాల ద్వారా అందించడం జరిగిందన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలు జగన్మోహన్ రెడ్డిని మరో మారు ముఖ్యమంత్రిని చేసుకోవడంతోపాటు హిందూపురం పార్ల మెంటు సభ్యురాలుగా బోయ శాంతమ్మను, కదిరి శాసనసభ సభ్యులుగా మగ్బూల్ అహమ్మద్ గెలిపించు కోవాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు భవిష్యత్తుకే గ్యారెంటీ లేదు.ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఎలా ఇస్తారా? 2014లో అధికారం లోకి వచ్చిన ఈ రాష్ట్ర ప్రజలందరికీ మోసం చేశాడు బాబు ఈ రాష్ట్రంలో 14 సంవ త్సరాలగా ముఖ్య మంత్రి హెూదాలో ఉండి ఈ రాష్ట్ర ప్రజల్ని ఏ విధంగా అన్యాయం చేశారు మీరందరూ గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ , హిందూ పురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మ, పూల శ్రీనివాసరెడ్డి, ఎస్ఎండి ఇస్మాయిల్ , సాదత్ అలీ, బత్తల వెంకట రమణ బత్తల హరిప్ర సాద్, పారిశ్రామికవేత ఎంజిరెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి కొక్కంటి శ్రీనివాసులు నాయుడు, మండల వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### వివిధ పార్టీల వారు

# వైసిపిలో చేరిక

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పలు వార్డుల ద్వారా వైయస్సార్సీపి పార్టీలోకి చేరడం జరిగిందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని కూరగాయల మార్కెట్ దగ్గర గల మార్కెట్ వీధిలో ఏర్పాటుచేసిన సభలో తొమ్మిదవ, పదవ, 11వ, 12వ, 13వ, 14వ వార్డుల నుండి వివిధ పార్టీలకు చెందిన దాదాపు 500 మంది వైఎస్ఆర్సిపి పార్టీలో చేరడం జరిగింది. అనంతరం పార్టీలో చేరిన వారందరికీ ఎమ్మెల్యే తన చేతుల మీదుగా పార్టీ కండువా కప్పి ఘనంగా స్వాగతించారు. తదుపరి ఎమ్మెల్యే కేతిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన నవరత్నాల సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాల వారిని ఎంతగానో ఆకర్షించిందని, అన్ని వర్గాల వారికి అన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని తెలిపారు. అప్పటి తెలుగుదేశం పార్టీ హయాంలో రాష్ట్రం అభివృద్ధి చెందలేకపోయిందని, నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హయాంలో ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిందని తెలిపారు. విద్య వైద్య వసతి విషయంలో ముఖ్యమంత్రి దృఢ నిశ్చయంతో ఉన్నందునే నాడు రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తోందని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాల వారికి సమన్యాయం చేయడం జరిగిందని, ముఖ్యమంత్రి తో నియోజకవర్గ సమస్యలను తెలుపుతూ నిధులతో అభివృద్ధి బాటలో ధర్మవరం నియోజకవర్గాన్ని చేయడం జరిగిందని తెలిపారు. వైయస్సార్సీపి పార్టీ అభివృద్ధి చేస్తూ ఉంటే కొన్ని రాజకీయ పార్టీలు బురద చల్లడం ఇకనైనా మానుకోవాలని తెలిపారు. పార్టీలో చేరిన వారు పార్టీ అభివృద్ధి కొరకు సైనికుల పనిచేసి పార్టీ అభివృద్ధికి తమ సహాయ సహకారాలు అందించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో టిడిపి ప్రభంజనం ఏంటో చూపిద్దాం

-నేడు పెనుకొండ రా కదలిరా సభకు తరలిరండి
-ఊరువాడ దీనిపై ప్రచారం జరగాలి
- ధర్మవరం ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పిలుపు



**ధర్మవరం మేజర్ న్యూస్** ధర్మవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఎంత బలంగా ఉందన్నది మరోసారి చాటి చెప్పే సమయం వచ్చిందని ఆ పార్టీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలు నాయకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈ నెల సోమవారం పెనుకొండలో రా.. కదలిరా.. బహిరంగసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ఊరువాడ జనం కదిలి రావాలని ఆ దిశగా నాయకులు కార్యకర్తలు ఏర్పాట్లు చేయాలన్నారు. ఎన్నికల్లో చంద్రబాబు అన్ని జిల్లాల్లో పర్యటిస్తున్నారని శ్రీ సత్య సాయి జిల్లాలో జరగబోయే సభ ఒక హైలెట్ గా నిలిచే విధంగా ఉండాలన్నారు. ప్రతి కార్యకర్త నాయకుడు దీనిని బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ బహిరంగ సభకు సంబంధించి విస్తృతంగా ప్రచారం చేసి.. ప్రజలు తరలివచ్చేలా చూడాలన్నారు. ఇప్పటికే ఎన్నికల మేనిఫెస్టో పై మంచి స్పందన వచ్చిందని తాజాగా చంద్రబాబు మరిన్ని పథకాలు తీసుకొచ్చే అవకాశం ఉందని శ్రీరామ్ అన్నారు. గతంలో నారా లోకేష్ పాదయాత్ర ధర్మవరం నియోజకవర్గంలో ఒక హైలెట్ గా నిలిచిందని.. అదే తరహాలో చంద్రబాబు సభ కూడా విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు.

# బీజేపీ, వైసీపీలను సాగనంపుదాం!

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** బిజెపి, వైసిపి ప్రభుత్వాలను సాగనంపేందుకు ప్రజలు తమతో సహకరించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ కోరారు. త్వరలో జరుగనున్న పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల నేపధ్యంలో నోటిఫికేషన్ రాకమునుపే అధికార పార్టీలు తాయిలాలతో ఓటర్లను ప్రభావితం చేసే పనిలో పడ్డారని ఆయన అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్ తో కలసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. రామక్రిష్ణ మాట్లాడుతూప్రధాని నరేంద్ర మోదీ భారత దేశ రాజకీయ వ్యవస్థలకున్న విలువలను దిగజార్చు తున్నాడని ఘాటుగా వ్యాఖ్యానించారు.ప్రతిపక్ష పార్టీల పట్ల మోదీ పక్కా బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నాడని ఏకరువు పెట్టారు. ఇప్పటి వరకు దేశానికి 13 మంది ప్రధాన మంత్రులు మారారని అయితే మోదీ లాంటి దగుల్బాజీ ప్రధాని మరెవ్వరూ లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలన్ని అవినీతి పార్టీలని చెప్పుకు తిరిగే ప్రధాని మోదీ ఎన్డీయే కూటమిలో ఎవరు చేరినా వారిని పునీతుల్లా చూస్తున్నాడని మండి పడ్డారు. ఎపిలో చంద్రబాబు,వైఎస్ జగన్ లను చూస్తే జాలి వేస్తోందని రాష్ట్రంలో ఒకరిపై ఒకరు మీసాలు దువ్వుకుంటూ కేంద్రంవద్ద దాసోహమంటు న్నారని విరుచుకు పడ్డారు.రాష్ట్రంలో వైసీపీ టీడీపీ లకు ప్రజాబలం ఉండి కూడా కేంద్రం చేతిలో కీలుబొమ్మల్లా తయారైయ్యారని ఎద్దేవా చేశారు. ఎవరు ఎవరితో పొత్తు పెట్టుకున్నారో ఇప్పటికీ స్పష్టత లేకుండా పోయిందని అన్నారు. జగన్, చంద్ర బాబు లు ఆంధ్ర రాష్ట్ర పౌరుషాన్ని, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ఢిల్లీ వీధుల్లో మంటగలుపుతున్నరాని విమర్శించారు. ఇలాంటి దుర్మార్గమైన బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ప్రజలందరూ తమతో కలసి రావాలని టీడీపీ ,వైసీపీ లు కేంద్రం బానిసత్వం నుండి బయట పడాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణ స్వామి, మల్లికార్జున, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సైకో జగన్‌ను ఇంటికి సాగనంపుదాం

**-బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి నేతలు**



**ధర్మవరం మేజర్ న్యూస్.** రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి చిన్నబిన్నం చేసిన సైకో జగన్ ను ఘోరంగా ఓడించి ఇంటికి సాగనపుదామని టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 31 వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించి టిడిపి ప్రభుత్వం రాగానే ఆ కుటుంబానికి వచ్చే ఆదాయం సంబంధించి పత్రాన్ని కూడా అందజేస్తున్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కమతం కాటమయ్య, నియోజకవర్గ పరిశీలకులు నాగేంద్ర పసాద్, భీమనేని ప్రసాద్ నాయుడులు మాట్లాడుతూ తప్పుడు వాగ్దానాలతో ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిన సైకో జగన్ అనునిత్యం వేధింపులు దౌర్జన్యాలు కబ్జాలు తోపాటు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి సర్వనాశనం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తరుణంలో రాష్ట్రాన్ని గాడిన పెట్టి ప్రజలందరినీ సుఖశాంతులతో చూడాలంటే ఒక చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమన్నారు. సైకో జగన్ పాలనను చూసి ప్రజలు అసహించుకుంటున్నారన్నారు . వైసీపీ పాలనలో అన్ని రకాల ధరలు మిన్నంటాయన్నారు. పేదవానికి సొంతటి ఇల్లు కలగా మారిపోతోందన్నారు. ఇల్లు నిర్మించాలంటే సామాన్య మానవునికి గగనంగా మారిందంటే ఆ ఇంటి నిర్మాణానికి అవసరమయ్యే సిమెంటు ఇసుక కంకర ఐరన్ వంటివి విపరీతంగా పెరిగిపోవడం వల్ల ఇల్లు కట్టుకోలేని స్థితిలో ఉన్నారన్నారు. చూడాలని పూర్తిగా తగ్గిపోవడంతో భవన కార్మికులు సైతం వీధిన పడే పరిస్థితి జగన్ అయ్యాం లో చోటుచేసుకుందన్నారు. నిత్యవసర సరుకులు కొనాలంటేనే సామాన్య మానవునికి పెను భారంగా మారిందన్నారు. అదేవిధంగా సంక్షేమ పథకాలు అంటూ ఒక చేత్తో డబ్బులు ఇచ్చి మరో చేత్తో అంతకు పదింతలు వసూలు చేసి ప్రజల నడ్డి విరిచారన్నారు. అది చాలదన్నట్లు రాష్ట్రంలోని ప్రభుత్వ భవనాలు సచివాలయం సైతం తాకట్టు పెట్టాడంటే భవిష్యత్తులో రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడానికి జగన్ సిద్ధంగా ఉన్నారన్నది స్పష్టమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పరిసే సుధాకర్, వరదరాజులు కొత్తపేట ఆది, బొట్టు కిష్ట, కత్తుల బాబ్జి, గోసే శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హతగల ప్రతి చిన్నారికి
# చుక్కలు వేయించండి

**- డిప్యూటీ డిఎంహెచ్వో సెల్వియా సాల్మాన్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** అర్హత గల (0-5 సంవత్సరాలు) గల ప్రతి చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ సెల్వియ సాల్మన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పలు పల్స్ పోలియో కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని నాగులూరు గ్రామాన్ని వారు అధికార పూర్వకంగా పరిశీలించారు. వ్యాక్సిన్ ఏ దశలో ఉంది? ఆ గ్రామానికి సంబంధించిన జనాభా ఐదు సంవత్సరాల పిల్లలు ఎంతమంది ఉన్నారు? అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సంబంధిత నివేదికను యూనిసెఫ్ కు వెంటనే పంపించడం జరిగిందని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రెండు చుక్కలతో పల్స్ పోలియోను రాకుండా చూసుకోవచ్చునని పల్స్ పోలియో చుక్కలతో ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని తల్లిదండ్రులు కూడా అపోహలకు తావు ఇవ్వకుండా కచ్చితంగా తమ పిల్లలకు పోలియో చుక్కలను వేయించాలని తెలిపారు. మీ చిన్నారుల ఆరోగ్యం తల్లిదండ్రుల చేతుల్లోనే ఉందని, మీ పిల్లల అంగవైకల్యాన్ని ఎదుర్కొనే ఏకైక మార్గమే పోలియో చుక్కలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. విక్రమ్ రెడ్డి, డాక్టర్. చెన్నారెడ్డి, డాక్టర్. పుష్పలత, డాక్టర్. దిలీప్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# తేనీటి విందుకు హాజరైన చరణ్ రెడ్డి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని జీసస్ నగర్ వీధిలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఉషాశ్రీచరణ్ భర్త శ్రీచరణ్ రెడ్డి ఆత్మీయ పలకరింపు కార్యక్రమంను చేపట్టి గడప గడపకు జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఇందులో భాగంగా స్థానిక జీసస్ నగర్ లోని గోరంట్ల మండల క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు యం.ప్రణీత్ నిహార్(చంటి) ఇంట్లో నిర్వహించిన తేనేటి విందులో పాల్గొన్నారు.అదే విధంగా స్థానిక పాస్టర్ పి విజయ్ రీచర్డ్స్ ప్రార్థన చేసి చరన్ రెడ్డిని ఆశీర్వదించారు. అనంతరం చరణ్ రెడ్డిని గజ మాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగేనాయక్, జెసిఎస్ ఇంచార్జ్ సమరసింహారెడ్డి, ఉప సర్పంచ్ రాజారెడ్డి, వార్డుమెంబర్ బుడ్డ భాను ప్రకాష్, తులసి, రంగారెడ్డి, మండల ప్రచార కమిటి అధ్యక్షుడు బి సుందరేష్, ప్రదిప్ రెడ్డి సుధాకర్, ఫృద్వి, బద్రి, శివ, దత్తు, పీటర్, తతిదరులు పాల్గోన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన-యువర్స్ ఫౌండేషన్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరమునకు విశేష స్పందన రావడం జరిగిందని యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి ఆర్. జయరాం, కోశాధికారి బండి నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరం యువర్ ఫౌండేషన్ సౌజన్యంతో జిల్లా అంధత్వ నివారణ సంస్థ, నేత్రాలయ ఐ క్లినిక్ వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరమును నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో కంటి శుక్లములు గల వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి, అర్హులైన వారికి ఆరోగ్యశ్రీ/ ఈ హెచ్ ఎస్ నిబంధనల ప్రకారం ఆపరేషన్లు చేయబడునని తెలిపారు. శిబిర దాతలుగా సిరి గేళ్ళ భాస్కర్ రెడ్డి( తోపుదుర్తి) శ్రీ అరుణాచలం సిల్క్స్ వారు వ్యవహరించడం పట్ల వారికి యువర్ ఫౌండేషన్ వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ నేత్రదానము పై అవగాహన చేసుకుని అవసరమైన సమయంలో నేత్రదానం చేసి రెండు జీవితాలలో వెలుగు నింపాలని తెలిపారు. ఈ శిబిరంలో 105 మంది కంటి రోగులు పాల్గొనగా అందులో 71 మంది ఆపరేషన్కు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. అనంతరం శిబిరా దాతలు యువర్ ఫౌండేషన్ వారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సహకార దర్శి నాగార్జున, పిఆర్వో రాధాకృష్ణ, సభ్యులు డాక్టర్ సుబ్బారావు, క్యాంపు చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, చాంద్ భాషా, స్టార్ ఖలీల్, సత్రశాల మల్లికార్జున, రమేష్ బాబు, పళ్ళ లక్ష్మీనారాయణ, పోలా ప్రభాకర్, బండ్లపల్లి రంగనాథ్, వైకె శ్రీనివాసులు, ఓవి. ప్రసాద్, రామచంద్ర గుప్తా, వాసుదేవుడు, ఆప్తమాలజీ టెక్నీషియన్ నాగరాజా చారి, కోఆర్డినేటర్ లక్ష్మణ్ చలపతి తదితరులు పాల్గొన్నారు.

# పోలియో చుక్కతో అంగవైకల్యం దూరం

**- రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పోలియో చుక్కతోనే అంగవైకల్యం దూరం అవుతుందని రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ, కార్యదర్శి నాగభూషణం, కోశాధికారి సుదర్శన్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో తొలుత చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని తాము చేపట్టడం జరుగుతుందని, పల్స్ పోలియో కార్యక్రమానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయ సహకారాలు అందించిన వారందరికీ కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. మొత్తం 61 కేంద్రాలలో ఈ పల్స్ పోలియో కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ రామ్కుమార్ నేతృత్వంలో జరిగిందని తెలిపారు. అనంతరం 400 మంది కు భోజనపు ప్యాకెట్లను వాటర్ ప్యాకెట్స్ కూడా పంపిణీ చేశామని తెలిపారు. ఈ భోజన పంపిణీ దాతలుగా రోటరీ క్లబ్ రిటైర్డ్ శ్రీనివాసరెడ్డి, సుదర్శన్ గుప్తా, సత్రశాల ప్రసన్నకుమార్, సోలిగాళ్ళ వెంకటేశులు టి.ఆర్ రత్నశేఖర్ రెడ్డి, సుదర్శన్ గుప్తా, కొండయ్యలు సహకారం అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడే రక్తదాన శిబిరం

**- శ్రీ చౌడేశ్వరి దేవి సేవా సమితి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని ఎన్టీఆర్ సర్కిల్ పాండురంగ స్వామి ఎదురుగా గల ఆవరణములో సోమవారం మెగా బ్రెడ్ క్యాంపును (రక్తదాన శిబిరం) నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బీరే శ్రీరాములు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వినాయక సిల్క్స్ అధినేత బంధనాథం వెంకటరమణ అండ్ బ్రదర్స్ వారు హాజరవుతున్నట్లు తెలిపారు. రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని వారు కోరారు. ఈ రక్తదాన శిబిరము శ్రీ చౌడేశ్వరి దేవి సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరము ఉదయం ఈ తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. రక్తదానం చేయడంలో అపూహలకు తావు ఇవ్వరాదని తెలిపారు. రక్త దాతలు ఇచ్చే ప్రతి రక్తపు బొట్టు గర్భిణీ స్త్రీలకు, ప్రమాదంలో అత్యవసరమైన వారికి ఎంతగానో ఉపయోగపడటమే కాక, పునర్జన్మను ఇచ్చినట్లు అవుతుందని తెలిపారు. కావున ఈ రక్తదాన శిబిరాన్ని శిబిరంలో రక్త దాతలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 7330800483 కు సంప్రదించాలని తెలిపారు.

# బీసీలకు ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలి

**- బీసీ, ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం చర్చ వేదికలో వక్తలు డిమాండ్**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** బీసీల అభివృద్ధి రాజాధికారంతోనే సాధ్యమని, రాష్ట్రంలో జనాభాలో 56% ఉన్న బీసీలకు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం టికెట్లు కేటాయించాలని బీసీ ఉద్యోగ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జిల్లా బీసీ, ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీలకు జరుగుతున్న సామాజిక అన్యాయం పై కుల సంఘాల పాత్ర, తక్షణ కర్తవ్యం అంశం పై ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పిడుగు శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి పుట్ట శ్రీధర్ ఆధ్వర్యంలో చర్చా వేదిక నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిధులుగా రిటైర్ జడ్జి కిష్టప్ప, ఫర్ ది సొసైటీ వ్యవస్థాపకులు రాధాకృష్ణ, మేధావుల ఫోరం నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈసీ నాగభూషణం, ప్రజా రక్షణ సమితి అధ్యక్షులు సి. శ్రీరాములు, ఆర్ ఇ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర, ఏపీ ఎన్జీవో జిల్లా నాయకులు శ్రీధర్ బాబు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ప్రకాష్, పరశురాముడు, రజక ఉద్యోగుల సంఘం ఏరి స్వామి, యాదవ సంఘం నరసింహులు యాదవ్, బెస్త సంఘం చంద్రకుమార్, వాల్మీకి సంఘం రామకృష్ణ, వాల్మీకి ఉద్యోగ సంఘం ఆర్సి అక్కులప్ప, సంగప్ప, గౌడ సంఘం ఈశ్వరయ్య, తదితరులు పాల్గొని మాట్లాడారు. విద్యా ఉద్యోగ ,ఆర్థిక ,రాజకీయ రంగాలలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలకు జరుగుతున్న అన్యాయం పై గ్రామస్థాయి నుండి ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామని ఉద్యోగ సంఘాల నాయకులు తెలిపారు. త్వరలోనే బిసి కుల సంఘాలు, ఉద్యోగ సంఘాలు ఒక జేఏసీగా ఏర్పాటు చేసి, భవిష్యత్ పోరాటాలకు ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు.



## కురుబలంతా ఐక్యంగా ఎంపీ అభ్యర్థిని గెలిపించుకుంటాం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** వైసిపి అనంతపురం ఎంపీ అభ్యర్థిగా కురుబ మాల గుండ్ల శంకర నారాయణను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించడం హర్షనీయమని, జిల్లాలోని కురుబలంతా కలిసి ఐక్యంగా అధిక మెజారిటీతో గెలిపించుకుంటామని జిల్లా కురుబ సంఘం నాయకులు పేర్కొన్నారు. ఆదివారం ఎంపీ అభ్యర్థి ములగుండ్ల శంకర్ నారాయణను కొరకు సంఘం నాయకులు కలిసి తమ మద్దతును తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం నాయకులు టీచర్ కేసి. నాగన్న, శ్రీనివాసులు వెంకటేష్, బుల్లే బాలకృష్ణ, చిట్రా నాగరాజా గౌడ్, శివ రుద్రప్ప, పిడుగు కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయి విజ్ఞాన్ పాఠశాల 13వ వార్షికోత్సవం




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నగరంలోని మూడవ రోజులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాల 13వ వార్షికోత్సవం శనివారం రాత్రి టిటిడి కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జేఎన్టీయూ రిజిస్టర్ సి శశిధర్, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, కార్పొరేటర్ గురు శేఖర్, స్టేట్ బ్యాంక్ మేనేజర్ వినతి హాజరయ్యారు. పాఠశాల డైరెక్టర్లు ఎంపీ శ్రీనివాసు, సి.కరుణాకర్ , ప్రిన్సిపాల్ జి లావణ్య రామ్, పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. తొలుత పాఠశాలలోని నర్సరీ నుండి పదవ తరగతి వరకు విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, పాటలు ఆలాపన ఎంతో ఆకట్టుకున్నాయి. ఆటల పోటీలు సైన్స్ ఫెయిర్లో పోటీచేసిన గెలుపొందిన ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు. ముఖ్య అతిధులు మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు, సాయి విజ్ఞాన్ పాఠశాల విద్యా సంస్థ విశిష్టతను ప్రశంసించారు. వార్షికోత్సవం కన్నుల పండుగగా సాగడంతో పాఠశాల డైరెక్టర్లు హర్షం వ్యక్తం చేశారు.

## రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సమాఖ్య అనంతపురం నగర కార్యవర్గ సమావేశం ఆదివారం సిపిఐ కార్యాలయంలో నాగప్ప అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి లింగమయ్య మాట్లాడుతూ రజకుల సమస్యల సాధనకై తరతరాలుగా సమాజాన్ని శుభ్రంగా ఉంచడంలో కీలకపాత్ర వహిస్తున్న రజకులు అగ్రవర్ణాల దౌర్జన్యాలకు గురవుతున్న నేటికీ దుర్భరంగా జీవితాలను గడుపుతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా రజకులు జీవితాలలో అభివృద్ధి కానరావడం లేదన్నారు. రాష్ట్రంలో రాజకుల పైన దాడులు ఊరి బహిష్కరణలు జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుంది. రజకులు ను ఎస్సీ జాబితాలో చేరిస్తే ఈ దాడులు ఆగుతాయన్నారు. వెంటనే చేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివి హరికృష్ణ, ఐలమ్మ కాలనీ సిపిఐ కార్యదర్శి నాగరాజు, జిల్లా జాయింట్ సెక్రెటరీ సి ఆదినారాయణ, ఈశ్వరమ్మ, టి సి భూషణ్, లక్ష్మీనారాయణ వీరాంజనేయులు, సంజీవులు, జయరాం, రామాంజనేయులు, మలరాయుడు, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

### మళ్లీ జగన్ అధికారంలోకి వస్తే

## ప్రజల ఆస్తి తాకట్టు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** సీఎం మరోసారి రాష్ట్రంలో అధికారంలోకొస్తే ప్రజల ఆస్తులను కూడా తాకట్టు పెడతారని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత విమర్శించారు. ఆదివారం ఆమె మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా 43వ రోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గం లోని స్థానిక 40వ డివిజన్ ఆజాద్ నగర్ లో పర్యటించి స్థానిక మహిళలతో మమేకమై డివిజన్ పరిధిలో సమస్యలను తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ రెడ్డి నిస్సిగ్గుగా రాష్ట్ర సచివాలయాన్ని హెచ్ డీఎఫ్ సి బ్యాంకుకు 370కోట్లకు తాకట్టు పెట్టడం సిగ్గుచేటని రాష్ట్ర ప్రతిష్టకు ఈ చర్య భంగం కలిగించే విధంగా ఉందని జగన్ రెడ్డి నిర్మాణ దశలో ఉన్న అమరావతిని పక్కకుపెట్టి మూడు రాజదానుల జపం చేసి ఎక్కడా రాష్టానికి రాజదాని లేకుండా చేసి తీరా ఉన్న సచివాలయాన్నే బ్యాంకులకు తాకట్టు పెట్టడాని ఇంతకంటే దుర్మార్గపు చర్య ఉందా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలు టిడిపి జనసేన కూటమిని ఆదరించాలని పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి రోగం వచ్చింది వైద్యం చేయండి

### పేద ప్రజల ఆరోగ్యాల పట్ల నిర్లక్ష్యం చేస్తున్న వైద్యులు..సాకే హరి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన ప్రభుత్వ ఆసుపత్రికి జబ్బు చేసిందని వెంటనే వైద్యం చేయాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు.ఆదివారం ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోని డాక్టర్ల నిర్లక్ష్యపు వైద్య సేవలపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనారోగ్యాలతో వైద్యం కోసం వస్తున్న పేద ప్రజలకు సరైన వైద్యం అందలేదని వాపోయారు.ప్రభుత్వ ఆసుపత్రిలోని డాక్టర్లు ప్రైవేటు ఆసుపత్రులు ఏర్పాటు చేసుకొని అధిక సమయం అక్కడే కేటాయిస్తూ లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నారని పైగా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులను తమ ప్రైవేట్ ఆస్పత్రుల్లో చేరాలని ఉచిత సలహాలు ఇవ్వడం అన్యాయమన్నారు.ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేస్తే ఇక్కడ కనీస సదుపాయాలు లేకపోవడం బాధాకరమన్నారు. సూదింటే మందు లేదు మందుంటే సూది లేదు సూది మందు ఉంటే సూది గుచ్చేటోడు లేడన్నట్లుగా ప్రభుత్వ ఆసుపత్రి తీరు తయారైందన్నారు. పేదలు అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చిన వారికి కనీసం తాగడానికి నీళ్లు పడుకోవడానికి వసతి లేక దోమలతో యుద్ధం చేసెట్లుగా ఉందన్నారు. డాక్టర్లు మాత్రం ఉదయం వారు సాయంత్రం వారు ఉదయం రాత్రికి ఎవరు ఉండరు అన్నట్లుగా రోగుల ఆరోగ్యాలను గాలికి వదిలేస్తున్నారని వీరిపై చర్యలు తీసుకోవాలన్నారు. డాక్టర్లు చెప్పేదేమంటే ప్రభుత్వ ఆసుపత్రిలో అయితే ఆరోగ్యం కుదుట పడదట ప్రైవేట్ హాస్పిటల్ లో అయితే వెంటనే నయమైతాదని చెప్పడం సిగ్గుచేటన్నారు.విలువైన వైద్య సేవలకు సంబంధించిన యంత్రాలను ఉపయోగించుకోలేక మూలన పడేయడం సరికాదన్నారు. చికిత్స కోసం వచ్చిన వారికి ఎక్సేలు వివిధ రకాల టెస్టులు,మాత్రల కోసం బయటికి పంపడం పేదలకు అధిక భారంగా మారిందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ డాక్టర్లు గా వైద్య సేవలు అందిస్తూ అధిక మొత్తంలో జీతాలు తీసుకొని ప్రైవేట్ హాస్పిటల్ నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ,బిసి నాయకులు చెలిమప్ప. ఈశ్వరయ్య.రామకృష్ణ.ఓబులేసు. నారాయణ స్వామి.గోపాల్ .నాగేంద్ర పాల్గొన్నారు

## విద్యతోనే పేదరికంపై విజయం




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** పేదరికంపై విజయం సాధించాలంటే విద్యతోనే సాధ్యమవుతుందని వక్తలు పేర్కొన్నారు. అనంతపురం రూరల్ మండలం విద్యారణ్యనగర్లోని జోర్డాన్ ఇంగ్లిష్ మీడియం స్కూలు వార్షికోత్సవం ఘనంగా జరిగింది. శనివారం సాయంత్రం నుంచి రాత్రి పొద్దు పోయేవరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత జోర్డాన్ పాఠశాలను స్థాపించిన జంబాపురం డేవిడ్ చిత్రపటానికి కరస్పాండెంట్ విక్టర్ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం ఆయన విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తమకన్నా ఉన్నతంగా ఉండాలని పాఠశాలకు పంపుతారన్నారు. వారి ఆశలు, ఆశయాలకు అనుగుణంగా తమ ఉపాధ్యాయ బృందం కృషి చేస్తుందన్నారు. ప్రస్తుత కాలంలో స్మార్ట్ఫోన్లను చదువు సంబంధిత విజ్ఞానానికి వినియోగించుకోవాలని సూచించారు. సమాజంలో గౌరవం పొందాలన్నా.. ఉన్నతమైన జీవితం గడపాలన్నా చదువు చాలా కీలకపాత్ర పోషిస్తుందన్నారు. చదువుతో పాటు సంస్కారం, పెద్దల పట్ల గౌరవం, సేవాభావం, నైతిక విలువల గురించి సలహాలు, సూచనలు ఇచ్చారు. విద్యార్థి దశలో చదువుపైనే ధ్యాస ఉండాలని.. చెడు సావాసాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రతి ఏటా జోర్డాన్ పాఠశాల విద్యార్థులు పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ వస్తున్నారన్నారు. మంచి మార్కులతో వంద శాతం ఉత్తీర్ణతతో ఈసారి కూడా అద్భుతాలు సాధిస్తారనే నమ్మకం ఉందని చెప్పారు. అనంతరం విద్యార్థులు హుషారెత్తించే పాటలు, వినోద భరితమైన, సందేశాత్మకమైన పాటలతో అలరించారు. కార్యక్రమంలో ఏ జి ఎస్ సాల్మన్ తో పాటు జోర్డాన్ స్కూల్ ఉపాధ్యాయులు అనూరాధ, పర్వీన్, సైరాభాను, యశోదకుమార్, అరుణ, జ్యోతి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధి కోసం పాటుపడిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

- అక్క చెల్లెమ్మల రుణ భారం లేకుండా చేసిన ఘనత ముఖ్యమంత్రి
- చంద్రబాబు మోస పూరిత హామీలు నమ్మవద్దు
- ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ చంద్రబాబు
- మళ్ళీ వైఎస్ఆ ర్సిపిని గెలిపించు కుందాం
- రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
- నియోజకవర్గంలో మంత్రి సుడిగాలి పర్యటన



**కదిరి, మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలోని మహిళా సాధికారిత కోసం ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శ్రమిస్తున్నారని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి పేర్కొ న్నారు. ఆదివారం కదిరి పట్టణ సమీ పంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అధ్యక్షతన ఏర్పాటు చేసిన వైయ స్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజ రయ్యారు. సంద ర్భంగా మహిళ లను ఉద్దేశించి మంత్రి పెద్దిరె డ్డి రామచం ద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మో హన్ రెడ్డి రాష్ట్రంలో మహి ళలు అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో వారి స్వసక్తితో ఎదగాలన్న ఆకాంక్షతో గత నాలు గు సంవత్స రాలుగా వరుసగా మహిళల ఖాతాలలో రూ 18,5 00లు జమ చేస్తున్నా రని పేర్కొన్నారు. గత ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసా రని తెలిపారు. మహి ళల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ ఆసరా, వైయస్సార్ చేయూత, అమ్మ ఒడి, విద్యా దీ వేన పథకా లన్నీ వారి ఖాతా లలోని జమ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్క మహిళకు పథకాలు వర్తింప చేస్తున్నామని, బాబు హ యాంలో జన్మభూమి కమిటీలు పేరు చెప్పి పథకాలను అందించ లేదని విమర్శించారు. ఓటుకు నోటు కేసులో దొరికిపోయిన దొంగ చంద్రబాబు అంటూ ఎద్దేవా చేశారు. 14 సంవత్సరాల పాలన లో చంద్రబాబు ప్రజల కు చేసిన మేలు చెప్పు కోవడానికి ఒక పక్కన కూడా లేదంటూ విమ ర్శించారు. తాత్కాలిక రాజధాని పేరుతో అమరావతి లో చేసిన అభివృద్ధి నీటిపాలెం దని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు చేసేదొకటి చెప్పేది ఒకటి అన్నట్లు ఆయన వ్యవహార శైలి అని విమర్శించారు. చంద్ర బాబు మోసపూరిత హామీలను నమ్మవద్దని వచ్చే ఎన్నికల్లో మరోసారి వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని అధికా రంలోకి తీసుకురా వాలని మహిళలను కోరారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే పథకాలన్నీ ఆగిపో తాయని తెలిపారు. మహిళా సంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని మహిళలకు సూచిం చారు. అనంతరం మహిళలకు వైఎస్సార్ ఆసరా చెక్కును మం త్రి పెద్దిరెడ్డి అందజే శారు. కదిరి నియోజక వర్గం లో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి వైయస్సార్ ఆసరా చెక్కులను అన్ని మండలాల్లో ఏర్పాటు చేసిన సభలలో పంపి ణీ చేశారు. ఈ కార్యక్ర మంలో కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మ ద్, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిని శాంతమ్మ, జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజ మ్మ, సిఇసి సభ్యులకు పూల శ్రీనివాసులురెడ్డి, మాజీ రాష్ట్ర కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్, వైసిపి నాయకులు సాదత్ అలీ ఖాన్, ఎస్ఎండి ఇస్మాయిల్, పరికి సాధిక్, డాక్టర్ వెంకటరమణ, కౌన్సి లర్లు, జడ్పీ టిసిలు, సర్పంచులు పలువురు ప్రజాప్ర తినిధులు పాల్గొన్న వారిలో ఉన్నారు.



# సమయాన్ని వృథా చేయకుండా చదవాలి

### ఎస్సీ హాస్టల్స్ పదో తరగతి విద్యార్థులకు జేడీ సూచన

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** పదవ తరగతి పరీక్షల సాయం దగ్గర పడుతోందని.... సమయాన్ని వృథా చేయకుండా , ఒత్తిడి గురవకుండా ప్రశాంతంగా చదువుకోవాలని ఎస్సీ హాస్టల్స్ విద్యార్థులకు ఆ శాఖ జేడి మధుసూదన్ రావు సూచించారు. ఆదివారం నగరంలోని ఎస్సీ నెం:4 హాస్టల్లో నాలుగు ఎస్సీ ప్రీ మెట్రిక్ హాస్టల్స్ లోని పదో తరగతి విద్యార్థులకు (ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ) శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సాంఘిక సంక్షేమ శాఖ జేడీ మదుసూధన్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... ఈనెల 18వ తేదీ నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం అవుతున్నాయని, పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించేలా సన్నద్ధం కావాలని సూచించారు. జీవితంలో ముందుకెళ్లడానికి పదో తరగతి మొదటి మెట్టన్నారు. పదో తరగతి పరీక్షల్లో మేము మంచి మార్కులతో పాస్ కావాలనే తపన నిత్యం మీలో ఉండాలనివిద్యార్థులకు సూచించారు. మీ తల్లిదండ్రులు ఏ నమ్మకంతో చదివిస్తున్నారో ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా చదువుకోవాలన్నారు. పదో తరగతి విద్యార్థులు అంతా మంచి మార్కులతో పాస్ కావాలని జేడీ ఆకాక్షించారు. మిగతా డివిజన్ కేంద్రాల్లోని హాస్టల్స్ పదో తరగతి విద్యార్థులకు కూడా శిక్షణా తరగతులు నిర్వహించాలని, దూర ప్రాంతాల్లోని హాస్టల్స్ లో అక్కడే శిక్షణా తరగతులు నిర్వహించాలని ఏఎస్ డబ్ల్యూవోలను జేడీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం, కళ్యాణదుర్గం ఏఎస్ డబ్ల్యూవో దామోదర్రెడ్డి, వారెన్లు లక్ష్మినారాయణ, శారద, అనిత, నాగార్జునరెడ్డి, టీచర్లు పాల్గొన్నారు.



# రాయలసీమ టూరిజంకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

### వైఎస్సార్సీపీ ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:**

రాయలసీమ టూరిజం కు ప్రభుత్వం అత్యంత ప్రధాన క ఇస్తుందని వైఎస్ఆర్సిపి ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు వై రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని ఆర్కియాలజీ మ్యూజియంను ఆయన ఆయన సందర్శించి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టూరిజం అభివృద్ధి కి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ,టూరిజం మంత్రి రోజా ,ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రత్యేక చొరవతో రాయలసీమ లో టూరిజంని అభివృద్ధి పరచారన్నారు.నంద్యాల జిల్లాలోని పురాతన వాల్మికి బిల్వస్వరం గుహలని రూ. 12 కోట్లతో అభివృద్ధి పరిచారన్నారు. డోన్ నియోజకవర్గ చెరువుల వద్ద ప్రత్యేక బోటింగ్ పార్కులు ఏర్పాటు చేశారన్నారన్నారు. అనంతపురం జిల్లావ్యాప్తంగా టూరిజం కేంద్రాలను ఇప్పటికే అభివృద్ధి పనులు మొదలుపెట్టారు.పుట్టపర్తి వాటర్ ఫౌంటెన్ నిర్మించారు పబ్లిక్ ప్రయివేటు అభివృద్ధి కింద పెనుకొండ కట్టడాలు పెనకచర్ల డ్యామ్ తిమ్మమ్మ మర్రిమాను ఇంకా మరిన్ని ప్రాంతాలు అభివృద్ధి కి పనులు మొదలుపెట్టారన్నారు. కడపజిల్లా లోకూడా కోట్ల రూపాయలతో టూరిజం అభివృద్ధి పరచారన్నారు వచ్చే కొన్ని సంవత్సరాల్లో రాయలసీమ టూరిజం దేశంలో ప్రముఖ స్థానానికి చేరుకుంటుందన్నారు.ఇప్పటికే దేశంలో అత్యధికమంది సందర్శించే ప్రాంతంగా తిరుపతి రికార్డు సృష్టించిం ది అన్నారు.తిరుపతి కేంద్రంగా వచ్చే యాత్రికులు రాయలసీమ లోని మిగతా పర్యాటక ప్రదేశాలు సందర్శించేలా ప్రణాళిక అమలు చేస్తున్నారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్కియాలజీ ఎడి రజిత ,మురళీకృష్ణ, కేదార్నాథ్, జ్ఞానేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అడ్రస్ చంద్రబాబు

### రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే మళ్ళీ చంద్రబాబు రావాలి

### అభివృద్ధి ప్రదాత మళ్లీ రావాలని జనం ఎదురు చూస్తున్నారు

### వయసును సైతం పక్కనపెట్టి ఆయన ప్రజల కోసం పనిచేస్తున్నారు

### పెనుకొండ సభకు కదిలి వచ్చి మీ మద్దతు తెలపండిలి

### రా కదలిరా సభ ఏర్పాట్లలో మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :**

రాష్ట్రానికి అభివృద్ధి ప్రదాత అయిన చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజలంతా ఎదురుచూస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. పెనుకొండ సమీపంలోని కియా కార్ల పరిశ్రమ వద్ద రా కదలిరా సభకు సంబంధించిన ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు పల్లె రఘునాథ్ రెడ్డి ఉమ్మడి జిల్లాల టీడీపీ ఎన్నికల పరిశీలకులు కోవెల మూడి రవీంద్ర (నాని) పెనుకొండ మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, పెనుకొండ



టీడీపీ అభ్యర్థి సవితమ్మ , టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ప్రజలంతా ఈ వైసీపీ పాలన ఎప్పుడు పోతుందా అని ఎదురు చూస్తున్నారని ఈ ఐదేళ్ల పాలనలో ఒక అభివృద్ధి కూడా జరగలేదన్నారు. చంద్రబాబు అభివృద్ధి ఏంటి అన్నది ఒక కియా పరిశ్రమను చూపిస్తే చాలన్నారు. అందుకే కియా వద్దనే చంద్రబాబు చేసిన అభివృద్ధిని చెబుతూ.. ఈ ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఏం చేస్తామన్నది వివరించేందుకు చంద్రబాబు వస్తున్నారన్నారు. రా కదలిరా అంటూ చంద్రబాబు ఇచ్చిన పిలుపు మేరకు ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల నుంచి ప్రజలు నాయకులు కార్యకర్తలు తరలి రావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సీఎం జగన్ పాలనలో అభివృద్ధి అన్నది మచ్చుకైనా కనిపించకుండా.. అన్ని ప్రాంతాల్లో భూమాఫియాలు పుట్టుకొచ్చాయన్నారు. అందుకే ఆ పార్టీని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 అసెంబ్లీ, రెండు పార్లమెంటు స్థానాల్లో గెలుస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. రేపు జరగబోయే చంద్రబాబు సభకు వచ్చే జనాన్ని చూస్తే మీకే అది అర్థమవుతుందని ఆమె స్పష్టం చేశారు.

### మండలంలో పల్స్ పోలియో

# విజయవంతం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** చిన్నారుల రక్షణ కోసం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప సంకల్పమని, అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తల్లిదండ్రులు చుక్కల మందులు వేయిం చాలని వైద్యాధికారులు డాక్టర్ వెంకటేష్ నాయక్, డాక్టర్ అనికేత్, డాక్టర్ వినీత, డాక్టర్ సాహితి తెలిపారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణ సామాజిక, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో చిన్నారులకు చుక్కల మందు కార్యక్రమాన్ని నిర్వహించారు. రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 14పల్స్ పోలియో కేంద్రా లలో మొదటి రోజు 97శాతం పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు చిన్నారికి చుక్కల మందు వేసి కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. డాక్టర్ పావని మోపిడి , డాక్టర్ వెంకటేష్ నాయక్ నెరమెట్ల పోలింగ్ కేంద్రాల్లో చుక్కల మందు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ ఎం డి షఫీ మాట్లాడుతూ రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 3155 మంది పిల్లలకు గాను 3059 చిన్నారులకు చుక్కల మందు వేసినట్లు



తెలిపారు. 97 శాతం చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. నేడు, రేపు ప్రతి ఇంటిని సందర్శించి 100 శాతం పల్స్ పోలియో కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని ఆరోగ్య విద్యా బోధకులు చెప్పారు. పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని పోలియో కేంద్రాల్లో నిర్వహిస్తున్న చుక్కల మందు కార్యక్రమానికి వైద్యాధికారి డాక్టర్ పి వి అనికేత్ పర్యవేక్షిం చారు. పెన్నహొబిలం ఆలయం వద్ద చిన్నారులకు ఏఎన్ఎం వరలక్ష్మి, ఆరోగ్య కార్యకర్త ఎం. నాగరాజు చుక్కల మందు కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండులో ఏర్పాటుచేసిన కేంద్రంలో ఆశా కార్యకర్త లక్ష్మి, వాలంటీర్ సురేష్ చిన్నారులకు చుక్కల మందు వేయగా డాక్టర్ వినీత, డాక్టర్ సాహితి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ సూపర్వైజర్ శేఖర్ వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



### స్టార్ ప్యారడైజ్ స్కూల్లో

# వార్షికోత్సవాలు

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని స్టార్ ప్యారడైజ్ స్కూల్లో ఆదివారం వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఇందుకు ముఖ్య అతిథులుగా బొంబాయి రమేష్ నాయుడు, బాలా రమేష్ బాబు టిడిపి నాయకులు చవ్వా గోపాల్ రెడ్డి తోపాటు పలువురు హాజరయ్యారు. అనంతరం మీరు మాట్లాడుతూ అన్నది కాలంలోనే ప్యారడైజ్ స్కూల్ ఉన్నత స్థాయికి ఎదిగిందని వారన్నారు. విద్యార్థులతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వచ్చిన వారికి శాలువాలు కప్పి మెమోటోలు అందజేశారు. అనంతరం స్కూల్ మేనేజ్మెంట్ నాగేంద్ర రంగస్వామి ఇలాహి తదితరులు పాల్గొన్నారు.